File Copy
Ministry of Information and Public Relations, Hyd. A.P.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎస్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

101842

లోహ విజ్ఞాన పరిశోధనాలయం
హైదరాబాదుకు తరలింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

రక్షణశాఖకు చెందిన లోహ విజ్ఞాన పరిశోధనాలయాన్ని ఇషాపూర్ కలకత్తానుంచి హైదరాబాదుకు తరలిస్తున్నారు. రక్షణ దళాలలో వాడుకకు అవసరమైన లోహాలకు గురించి యీ పరిశోధనాలయము పరిశోధనలు సాగిస్తుంది. ఆయుధాలూ, విమానాలూ, రాకెట్లూ, ఎలక్ట్రానికు సామగ్రి, ఇంజినీరింగు పరికరాలూ-వీటి తయారీకి అవసరమయ్యే లోహాలనూ, లోహ మిశ్రమాలనూ దేశములోనే ఉత్పత్తి చేయుటములో యీ పరిశోధనాలయము గణనీయమైన దోహదం చేస్తోంది.

తేనె దిగుబడి పెంచే విజయవంతమైన ప్రయోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ఎక్కువ తేనెను ఉత్పత్తి చేయడానికై పంజాబ్‌లోని నభ్రోటాలో చేపట్టబడిన ప్రయోగం విజయవంతమైంది. ఇటలీ దేశపు రాణీ తేనెటీగ యుక్త బాక్సులను నుండి దిగుమతి చేసుకొనబడి స్థానిక పరిస్థితులలో మనగలిగేలా మార్పిన చేయబడింది. తొలుత మన దేశపు తేనెటీగలు ఈ రాణీ ఈగతో పని జీయుటకు దాని గ్రుడ్లను పెంచి పూవుల నుండి తేనెను తేనె గూటికు తొలుత వెనుకాడినా క్రమంగా అలవాటు పడినవి.

సంపుటి 16 సంచిక 210 * హైదరాబాదు 10—8—1963 శనివారం 4 పేజీలు 7 నయాపైసలు

కామరాజ్ ప్రతిపాదన ఆమోదానికి సిఫారసు

మంత్రుల రాజీనామాల ఆమోదించే బాధ్యత ప్రధానికి అప్పగింత

కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కేంద్రం మరియు రాష్ట్రాలలోఉన్న సీనియర్ మంత్రులు పదవుల నుండి వైదొలగి కాంగ్రెస్ పార్టీకై తమ పూర్తి కాలాన్ని వినియోగించాలన్న శ్రీ కామరాజ్ ప్రతిపాదనను ఆమోదించమని అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి సిఫారసు చేయుటకు కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయించినది.

ఈ ప్రతిపాదనకు అనుగుణముగా పదవి నుండి వైదొలగి కాంగ్రెస్ సంస్థకు పూర్తి కాలాన్ని వినియోగించుటకు ప్రధాని నెహ్రూ తమ సంసిద్ధతను వ్యక్తం చేశారని కాంగ్రెస్ కార్యవర్గం శ్రీ నెహ్రూ అధికారములోనే ఉండి ప్రభుత్వాన్ని, పార్టీని నడుపాలని ఏకగ్రీవంగా కోరినది.

రేపు ఎ.ఐ.సి.సి ఈ ప్రతిపాదనను ఆమోదించినచో మంత్రులనుండి వచ్చు రాజీనామాలలో వేనిని అంగీకరించాలో, నిరాకరించాలో తేల్చే బాధ్యతనుగూడా కాంగ్రెసువర్కింగుకమిటీ ప్రధానికే అప్పగించింది. మంత్రుల రాజీనామాల పరిశీలించుటకు ఒక కమిటీని వేయాలన్న సూచనను కాంగ్రెసు వర్కింగ్ కమిటీలోని చాలా మంది సభ్యులు ఆహ్వానించలేదు. ప్రధానికే ఈ బాధ్యతను అప్పగించ ఇష్టపడినారు.

మిశ్రా తీర్మానం ఉపసంహరణ

కాంగ్రెసు సంస్థలోని బలహీనతల నిర్మూలనకు తగు సూచనల చేయడానికి ఒక కమిటిని వేయాలన్న తీర్మానముపై అఖిల భారత కాంగ్రెసు కాంగ్రెసు కమిటి నేడు ఏడుగంటలు చర్చ జరిపిన అనంతరము ఆ తీర్మానము ఉపసంహరింపబడినది.

నేటి ఎ.ఐ.సి.సి. సమావేశాలలో ప్రధాని నెహ్రూ చర్చలో జోక్యం కలిగించుకొని శ్రీ గుల్జారీలాల్ నందా నాయకత్వములో ఇట్టి కమిటి ఒకటి ఉండనే ఉన్నదని ఆ కమిటిలో ఈ తీర్మానప్రతిపాదకుల ప్రతినిధులు ఇద్దర్ని తీసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఈ తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ ఎన్.ఎన్. మిశ్రా. ఈ ప్రతిపాదనను అంగీకరిస్తూ తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నాడు.

కేంద్రప్రభుత్వప్లానింగ్ శాఖమాజీ ఉపమంత్రి శ్రీ ఎస్.ఎన్. మిశ్రా నాయకత్వంలో 84 మంది సభ్యులు కాంగ్రెస్ సంస్థలోని బలహీనతలు ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెసు పరాజయాల గూర్చి చర్చించుటకయి ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని జరుపాలని కోరినందుననే ఈ సమావేశం ఏర్పాటు చేయబడినది.

చైనా విమానాలచే భారత వాయుపరిధి ఉల్లంఘన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

జులై 30 ఆగస్టు మొదటితేదీలందు భారత ఉత్తర సరిహద్దులోని మధ్య విభాగంలో చైనావిమానాలు రెండు సార్లు భారత ఆకాశ పరిధిని ఉల్లంఘించినవి.

ఈ సంఘటనలపై భారతప్రభుత్వం చైనాకు తీవ్ర ఆక్షేపణ లేఖను పంపింది. చైనా విమానాలు ఆ తేదీలందు ఉత్తరప్రదేశ్‌లోని బదరీనాథ్ మరియు ఆస్కోట్ వరకు చొచ్చుకొని వచ్చినవని భారత విదేశ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి తెలిపారు.

పాకిస్తాన్ పత్రికల ప్రచారం ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 9

పాకిస్తాన్ సరిహద్దులలో భారత సైన్యాలు భారీగా కేంద్రీకరింపబడినాయన్న పాకిస్తాన్ పత్రికల ప్రచారము శుద్ధఅబద్ధమని చైనాతో సరిహద్దు పోరు ఏర్పడినప్పటినుండి పాకిస్తాన్ సరిహద్దులలో గల భారత సైన్యాలు చాలా భాగం భారత ఉత్తర సరిహద్దులకు మార్చబడినవని కేంద్ర ప్రభుత్వ విదేశాంగ వ్యవహారాల మంత్రాంగ ప్రతినిధి ఒకరు తెలిపారు.

కమ్యూనిస్టుల దేశ విద్రోహకర ధోరణులు
హిందూ మహాసభ నాయకుని విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

చైనా శత్రువు మన సరిహద్దులలో పొంచి ఉండగా దేశ రక్షణ కృషికి భంగం కల్గించేవిధంగా భారత కమ్యూనిస్టు పార్టీ వివిధ రూపాలలో ఆందోళనల కొనసాగిస్తూ సరిహద్దు రాష్ట్రాలలో ఇబ్బందుల సృష్టిస్తున్నదని అఖిల భారత హిందూమహాసభ అధ్యక్షులు వి.జి. దేశ్‌పాండే నేడు పేర్కొన్నారు.

నిర్బంధ డిపాజిటు స్కీము పెరుగుతున్న ధరలపై ప్రతిపాదాలు తలపెట్టిన ఆందోళనము గూర్చి తమ పార్టీ విధానాన్ని స్పష్టంగా శ్రీ దేశ్‌పాండే, ఇట్టి ఆందోళనలు జరుపడము ఒక సమయంలో అవసరమైనా ప్రస్తుతము ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకముగా ఆందోళనను జరపడము తగదని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మన దేశానికిగల చైనా ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ప్రజలను సంసిద్ధపరచేబదులు ఆంతరంగిక కలతలతో సతమతమవుతున్నదన్నారు.

కోసీనదివరదలఉధృతం

ఘోగార్డియా, ఆగస్టు 9

నేపాల్‌లోని సప్తారి జిల్లాలో బాల్వాపద్ద పళ్ళిమవుగట్లను కోసీనది కోసివేస్తున్నది.

ఈగట్లు తెగిపోకుండాచేయడానికై దాదాపు వేయిమంది కార్మికులు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు. యీ గట్టును కాపాడే బాధ్యత కోసీ ప్రాజెక్టు నిర్వాహకులది.

బి. డి. ఓ. ల అలసత్వ వైఖరిపై సభ్యుల ఫిర్యాదు
తగు చర్యలు గైకొంటానని హైదరాబాదు కలెక్టరు హామీ

హైదరాబాద్, ఆగస్టు 9

జిల్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్లు ఎక్సటెన్షన్ ఆఫీసర్లు పథకవిధి నిర్వహణపట్ల ప్రదర్శిస్తున్న అలసత్వవైఖరి, పని పాటు చేయకుండా తరచు గైర్ హాజర్ కావడము, నేడు హైదరాబాద్ జిల్లాపరిషత్తు సమావేశములో తీవ్రమైన విమర్శకు కారణమైనది.

వివిధ పంచాయత్‌లకు చెందిన బి.డి.ఓ.లు, తదితర అధికారులు ఏదో ఒక పనిపై హైదరాబాదు, నికింద్రాబాదు ఇంటనగరాలలో తిరుగుతూ కనపడుతున్నారన్న విషయము తన దృష్టికి తీసుకరాబడినదనీ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యం. భోజిరెడ్డి తెలిపారు.

పంచాయత్ సమితుల అధ్యక్షులు అప్రమత్తులుగా ఉండాలనీ, అధికారులు సక్రమముగా పనిచేసేట్టు చూడాలనీ శ్రీ భోజిరెడ్డి పేర్కొన్నారు.

ఎట్టి చర్య గైకొనక పోవడం వల్ల బి.డి.ఓ.లు, ఎక్సటెన్షన్ అధికారులు ఆ అలసత్వ వైఖరిపై ఫిర్యాదుల చేయడం సభ్యులు మానుకున్నారనీశాసనసభ్యులు శ్రీమతి సుమిత్రాదేవి అన్నారు.

అట్టి వైఖరిని అరికట్టవలసి ఉందనీ అందుకు పాల్పడే అధికారులపై కఠిన చర్య గైకొంటామని కలెక్టరు శ్రీ సి.వి. రత్నం హామీ ఇచ్చారు.

బేగంపేట నుండి ఎయిర్‌లైన్ వర్క్‌షాపు ఎత్తివేయరాదు
హైదరాబాద్ జిల్లాపరిషత్తు అభ్యర్థన

హైదరాబాద్, ఆగస్టు 9

పెక్కు కుటుంబాలకు జీవనోపాధి కొలగిస్తూ, ఉద్యోగులను అనాకర్యం కలిగిస్తూ, బేగంపేట నుండి ఎయిర్-లైన్ కార్పొరేషన్ వర్క్‌షాపును ఎత్తివేయాలన్న కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనపట్ల ఆందోళనను వ్యక్తపరుస్తూ హైదరాబాదు జిల్లా పరిషత్తు నేడొక తీర్మానం చేసింది.

శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శాసన పరిషత్తు సభ్యుడు శ్రీ నవాబ్ ఖాన్ షెర్వానీ తీర్మానాన్ని బలపరిచారు.

రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే జోక్యంకల్పించుకొని కేంద్రమంత్రిత్వ శాఖ ప్రతిపాదనను ఉపసంహరింపజేట్టు ఎయిర్ లైన్ వర్క్‌షాపు బేగంపేటలోనే ఉండేటట్టు చూడాలని తీర్మానములో అభ్యర్థించబడింది. జిల్లాపరిషత్తుఅధ్యక్షుడు శ్రీ యం. భోజిరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నేటి సమావేశానికి కేంద్రకమ్యూనికేషన్లు డిప్యూటీ మంత్రి శ్రీ అహమ్మద్ మొహిద్దీన్, రాష్ట్రరవాణా మంత్రి శ్రీ గురుమూర్తి, పరిశ్రమల మంత్రి శ్రీ యం.ఎన్.లక్ష్మీనరసయ్య తదితరులు హాజరయినారు.

ఈ తీర్మానంపై జరుగుతున్న చర్చలో జోక్యం కల్పించుకొని మంత్రి గురుమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఈ సమస్యను ఈ వరకే కేంద్రానికి నివేదించినదనీ ఈ పరిషత్తు సమావేశానికి హాజరయిన దానికి సంబంధించిన కేంద్ర మంత్రి (శ్రీ అహమ్మద్ మొహిద్దీన్) తగు సహాయము చేయగలరని తాను ఆశిస్తున్నానని చెప్పారు.

వర్క్‌షాపు బేగంపేట నుండి ఏకలకత్తా వటి సుదూర ప్రాంతాలలో ఎత్తివేసేవరకుములో దానికి సంబంధించిన సిబ్బంది తన ఇల్లూవాకిలీ వదలవలసివస్తుందనీ, అనేకకుటుంబాలు ఎదుర్కొనవలసి వస్తుందనీ శ్రీ వాసుదేవ నాయక్ పేర్కొన్నారు.

వర్క్‌షాపు సిబ్బందిలో ప్రబలిన ఆందోళనను తొలగిస్తూ కేంద్ర డిప్యూటిమంత్రి హామీయివ్వగలరని ఆశిస్తున్నాననీ శ్రీ నాయక్ చెప్పారు.

శాసన సభ్యుడు శ్రీ వి. రామారావు మాట్లాడుతూ ఇటీవలనే తాను కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగ్జీవన్ రాంను కలుసుకొని ఈ ఉత్తరవేతవల్ల ఏడువందల కుటుంబాలకు కలిగే అసౌకర్యాలను, ఇబ్బందులను తెలియజేశానని చెప్పారు. కేంద్ర మంత్రి హామీఇచ్చారనీ తెలిపారాయన.

ఈ విషయాన్ని ఉన్నత స్థాయిలో పరిశీలన జరపడానికి తన శక్తి కొలదీ కృషిచేస్తానని అయితే ఏ విషయమూ తాను చెప్పజాలననీ అన్నారు.

నాలుగవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి స్వయం సమృద్ధత
కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టర్ కె.ఎల్. రావ్ ఇదవ ప్రణాళికా తరవరకు దేశంవిద్యుచ్ఛక్తి విషయంలో స్వయంసమృద్ధతను సాధించగల దన్నారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పంచే ప్రణాళికలో తమ మంత్రాంగం విద్యుచ్ఛక్తి పథకాలకై ఎక్కువ మొత్తాల కేటాయించే స్థితిలో ఉండగలదన్నారు.

1650 సంవత్సరంనాటి జర్మను వార్తాపత్రిక

బెర్లిన్, ఆగస్టు 9

జర్మన్ ముద్రణా పరిశోధనా సంస్థవారి బ్రెమెన్ నగరంలోని గ్రంథాలయములో యీ మధ్యనే 1650 వ సంవత్సరంలో జర్మనీలో ప్రచురించిన ఒక వార్తాపత్రికను కనుగొన్నారు: సుమారు మూడు నెలలపాటు దినపత్రికగా వెలువడిందనడానికి సాక్ష్యంగా 83 సంచికలు దొరికాయి. ఇంతవరకూ జర్మనీలో వార్తాపత్రికలు 1630 నుండే వెలువడ్డాయని భావించేవారు

ఈ పత్రిక ఎవరు ప్రచురించారో, ఎప్పుడు ప్రచురించారో తెలియడం లేదు. వీటి మీద తేదీలుగాని ప్రచురణసంస్థ పేరుగాని కనపడలేదు.

(గ్లోబల్)

శ్రీ బిదురు వెంకట శేషయ్య అస్తమయం

హైదరాబాదు. ఆగస్టు 9

పండిత పరిశోధకులు, సుప్రసిద్ధ భాషాసేవకులు కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ కార్యకర లునగు శ్రీ బిదురు వెంకటశేషయ్య జులై 27వ తేదీ సాయంత్రం మృతి చెందారు. ఆయనదాదాపు మూడు నెలలుగా ఆసుపత్రిలో చికిత్సపొంది ఇంటికి వచ్చిన మూడుదినాల్లోనే ఆయన కీర్తిశేషులు కావడం సంభవించింది.

వారికి శ్రద్ధాంజలి ఘటించడానికి శాసనమండలి అధ్యక్షులు శ్రీ మాడపాటిహనుమంతరావు అధ్యక్షతన కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో 12వ తేదీ సోమవారం సమావేశం జరుగుతుంది. కీ.శే. శేషయ్య చిత్రపటాన్ని ప్రణాళికామంత్రి శ్రీ మర్రిచెన్నారెడ్డి ఆవిష్కరిస్తారు. శ్రీ అదిరాజు వీరభద్రరావు, శ్రీ మతి ఎల్లాప్రగడ సీతాకుమారి ప్రసంగిస్తారు.

మెడికల్ ఆఫీసర్ల తరచు బదలీ సమస్య:
హైదరాబాద్ జిల్లా పరిషత్తు సమావేశంలో తీవ్ర విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 9

పంచాయత్ ఆసుపత్రులకు అనుబంధించి, ఉన్న మెడికల్ ఆఫీసర్లు తరచు బదలీలు అవుతున్న విషయం నేడిక్కడ జరిగిన హైదరాబాద్ జిల్లా పరిషత్తు సమావేశంలో సభ్యుల తీవ్ర విమర్శకు గురి అయినది.

రాజేంద్రనగర్ పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ కె. పర్మయ్య మాట్లాడుతూ మెడికల్ శాఖ డైరెక్టర్లుఉత్తర్వులుజారీచేయడం వల్ల మెడికల్ అధికారులు బదలీ అవుతున్నారు

బదలీలు చేసే అధికారం అధికారులకు ఉన్నప్పటికీ ఆ సమితిలోని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండరాదనీ, ఎందుకంటే బదలీలు చేసిన తర్వాత ఆతనిస్థానంలో మరోవ్యక్తిని కొన్ని రోజుల వరకూ నియమించరనీ, అంతే కాకుండా కంపౌండర్ల కొరత ఉందనీ అన్నారు.

పరిశ్రమల మంత్రి డా॥ యమ్.యన్. లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ఇటీవల తాను యాచారం వెళ్ళినప్పుడు అక్కడి ఆసుపత్రిలో కంపౌండరు లేక పోవడం తాను చూచానని చెప్పారు.

సిక్కింసమీపాన టిబెటులో చైనా జెట్ విమానాశ్రయం?

గాంగ్‌టక్, ఆగస్టు 9

సిక్కిం, భూటాన్ సరిహద్దులలో ఉన్న అన్ని దౌత్యరాయబారుల నుండి ఎల్లరూ ఖాళీచేసి వెళ్ళాలని దాదాపు రెండు నెలల క్రితమే చైనా సైనికాధికారులు ఉత్తర్వుదేశారట.

టిబెట్ నుండి తప్పించుకొని వచ్చి సిక్కించేరిన ఒక భారతీయ కొండజాతి వ్యక్తి ఈ విషయం వెల్లడించాడు. ఈ కొండజాతివ్యక్తి తానెవరో బయటపడకుండా ఉండాలని కోరాడు. తాను టిబెట్ నుండి బయల్దేరి వచ్చే ముందు ఒక పెద్దవిమానం, తోకవైపు నుండి పొగనువదులుతూ మెరుపుకంటే వేగముతో ప్రయాణం చేయడం చూశానన్నాడు. అది జెట్ విమానమన్న మాట.

గాంగ్‌టక్-యాటుంగ్-లాసా రోడ్ మీదగల ప్రాచీనదుర్గంఫరీద్ జాంగ్ వద్ద చైనావారు ఒక జెట్ విమానాశ్రయం నిర్మించారని ధ్రువపడుతున్నది.

నవంబరులో రాష్ట్రపతి నేపాల్ పర్యటన

కాట్మండు, ఆగస్టు 9

నవంబరు మొదటివారంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేపాల్ సందర్శనకు వెళ్ళడము సాధ్యముకాగలదు. ఇంకా వీరి పర్యటనా కార్యక్రమము నిశ్చయపరచబడలేదు. రాష్ట్రపతిబహుశః నేపాల్‌లో నాలుగు రోజులుంటారు.

పదవీ విరమణకు నెహ్రూ సంసిద్ధత; కార్యవర్గం విముఖత

న్యూఢిల్లీ, ఆగస్టు 9

తన పదవికి రాజీనామాఇచ్చి, సంస్థాగతమయిన పనిని చేపట్టడానికి తాను సంసిద్ధముగా ఉన్నానని ప్రధాన మంత్రి నెహ్రూ కార్యవర్గ సమావేశములో చెప్పినట్లు అనధికార వార్తలద్వారా తెలుస్తున్నది. అయితే, దేశసంక్షేమదృష్ట్యా శ్రీ నెహ్రూ ప్రధాన మంత్రిగానే కొనసాగాలని కార్యవర్గ సభ్యులందరూ గట్టిగాచెప్పినట్లు తెలుస్తున్నది.

పదకొండు మంది బర్మానాయకుల అరెస్టు

రంగూన్, ఆగస్టు 9

ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య లీగు అధ్యక్షులు యుబాస్వె ఈ లీగు ఉపాధ్యక్షుడు యుక్యాల్ లైన్ ఒక ఇంగ్లీషు పత్రిక సంపాదకుడు యులాయోన్, ఢిల్లీలో బర్మా మాజీ రాయబారిగా పనిచేసిన యువిన్ మరో ఏడుగురు బర్మా రెవెల్యూషనరీ ప్రభుత్వముచే రక్షణ రీత్యా నిర్బంధింపబడినారు.

7 రాష్ట్రాలలో ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

తమ ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును 55 ఏళ్ళనుండి 58 వరకు పదుగురాష్ట్రాలు పెంచినవి కేంద్రప్రభుత్వము ఆదర్శంగా ఈ రాష్ట్రాలు పైవిధంగా హెచ్చించినవి.

ఆ రాష్ట్రాలలో అస్సాం, బీహార్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్ ఉన్నాయి.

రిటైర్‌మెంటు వయస్సునుతాము పెంచమని ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జమ్మూ-కాశ్మీరు, మద్రాసురాష్ట్రాలు కేంద్రానికి తెలియజేసినవి. ఇతర రాష్ట్రాలలో ఈ విషయం పరిశీలింపబడుతుంది

కొద్దికాలంక్రితం కేంద్ర హోంశాఖ ఉద్యోగుల పదవివిరమణ వయస్సును పెంచేవిషయం పరిశీలించవలసిందిగా రాష్ట్రాలకు లేఖలువ్రాసింది.

తనపై విషప్రయోగం జరిగినట్లు షోంబే ప్రచారం

బ్రస్సెల్స్, ఆగస్టు 9

ఈసంవత్సరం మొదట్లో కటాంగా మాజీ అధ్యక్షుడు మోసే షోంబేకు విషప్రయోగం చేయాలన్న కుట్ర జరిగినదట. ఇంకా కొన్నాళ్లు తాను కటాంగాలో నేడుంటే చంపేయడానికి వాడినని షోంబే నిన్న అన్నాడు.

షోంబే ప్రస్తుతం బార్సెలోనాలో ఉన్నాడు. ఆతడు బ్రస్సెల్స్ పత్రికకు ఇంటర్వ్యూ ఇస్తూ జూన్‌లో తాను కటాంగాను విడిచి పారిపోయేటప్పుడు చాలా తీవ్ర అనారోగ్య స్థితిలో ఉన్నాననీ విషప్రయోగం వల్లనే తానట్లు అయ్యాయనీ వైద్యనివేదికలు ఆ విలేఖరికి చూపించాడుకూడా.

సమన్వయ సభ సమావేశములో తాను ఈ విషయాన్ని పరిశీలనకు తీసుకవస్తానని జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. రత్నం హామీ ఇచ్చారు.

అయూబ్ ఖానుతో అమెరికా, రష్యాల ప్రతినిధుల చర్చలు

కరాచీ, ఆగస్టు 9

కరాచీలోని అమెరికా రాయబారి, పెస్కా ఛార్జిడి అఫేర్స్‌లు మొన్న ర్వల్పిండిలోనున్న పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌ను విడివిడిగా కలిసి మాట్లాడారు. వారేఅయూబ్ ఖాన్‌తో ఇంటర్వ్యూను అభ్యర్థించారట.

పెషావర్‌లో నాలుగు దినాలుండి నిన్ననే అయూబ్ ఖాన్ రావల్పిండి చేరుకున్నాడు. నిన్న ఆతడు కొండజాతి ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ ఇండియా యుద్ధ పరికరాల సేకరణ పరిస్థితి దృష్ట్యా పాకిస్తాన్ తన సార్వభౌమాధిపత్యం కాపాడుకోడానికి అన్నిజాగ్రత్తలూ తీసుకుంటున్నట్లు తెలిపాడు.

అమెరికా రాయబారి మెక్నాటి విలేఖరులతోమాట్లాడుతూ ఇండియా-పాకిస్తాన్లమధ్య శత్రుచర్యలు పొగిరం భయపడాయని ఎన్నడూ అమెరికా భావించడం లేదన్నాడు. కాశ్మీర్ వివాదంపై మధ్యవర్తిత్వ ప్రతిపాదన గురించి కొన్ని వివరణలు పాక్ ప్రభుత్వం కోరిందనీ వాటిని గురించి అమెరికా ఆలోచిస్తున్నదనీ మెక్నాటి తెలిపాడు. తాను అయూబ్ ఖాన్‌ను కలువడంలో పెద్ద ప్రత్యేకత ఏమీ లేదన్నాడు.

అగ్ని ప్రమాదంలో బాలిక మృతి

హైదరాబాదు, ఆగస్టు 9

నెల్లూరు జిల్లా యెల్లండి గ్రామములో ప్రమాద వశాత్తు ఒక ఇంటికి నిప్పంటుకొని ఒక స్త్రీకి ఆమె 12 తీండ్ల కూతురుకు పట్టుకాలి తీవ్రమైన గాయాలు అయినవి. వీరు ఆస్పత్రిలో చేర్పబడగా కూతురు మరణించినది.

పాపన్నపేట హైస్కూలు విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 9

మెదకుజిల్లా పాపన్నపేటలోని జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు స్కూలు హెడ్మాస్టరు తదితరులకు ఆక్షేపణ తెలుపుతూ ఈనెల 7వ తేదీన సమ్మె చేశారు.

హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో పంచదార సరఫరా

హైదరాబాదు, ఆగస్టు 9

హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో పంచదార సరఫరా పరిస్థితి బాగానే ఉన్నదని వినియోగదార్ల సాధారణఅవసరాలు తీర్చబడుతున్నాయని హైదరాబాదు పంచదార అమ్మకపు వర్తకుల సంఘం నేడు ప్రకటించింది.

పాపన్నపేట హైస్కూలు విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 9

మెదకుజిల్లా పాపన్నపేటలోని జిల్లాపరిషత్తు హైస్కూలు విద్యార్థులు స్కూలు హెడ్మాస్టరు తదితరులకు ఆక్షేపణ తెలుపుతూ ఈనెల 7వ తేదీన సమ్మె చేశారు.

బొంబాయిలో నిర్బంధ పొదుపు పథక వ్యతిరేక ప్రదర్శనలు
కరువు భత్యాన్ని పెంచాలని డిమాండ్

బొంబాయి, ఆగస్టు 9

నిర్బంధ డిపాజిటు స్కీము, పెరుగుతున్న ధరలకు ఆక్షేపణ తెలుపుతూ కరువు భత్యాన్ని హెచ్చించాలని బొంబాయిలోని శ్రామికులు, గుమాస్తాలు, సోషలిస్టు, ప్రజాసోషలిస్టు, జనసంఘం పార్టీల ట్రేడ్ యూనియన్‌ల నాయకత్వంలో నేడు ప్రదర్శనలు జరిపారు. వీరంతా వీధులలో ఊరేగింపులు తీసి అధిక ధరలకు నిర్బంధ డిపాజిట్ పథకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బొంబాయి నగర సివిల్ సర్వీస్, మునిసిపల్ ఉద్యోగులు, రేవు ఉద్యోగులు పనివారలు రిజర్వుబ్యాంకు ఇన్సూరెన్సు కంపెనీ, వ్యాపార వాణిజ్య సంస్థల గుమాస్తాలు వేలాదిమంది నేటి సాయంత్రము ఆజాద్ మైదానములో బహిరంగసభను జరిపారు. మైమూడు ప్రతిపక్ష పార్టీల కార్మిక సంఘాల నాయకులతో ఏర్పడిన బొంబాయి సంఘర్షణ సమితి చర్యాసంఘము ఈ ప్రదర్శనల ఏర్పాటు చేసింది ఈచర్యా సంఘము ఆగస్టు 20వ తేదీన సమ్మెకు పిలుపు ఇచ్చి దిగింది.

డిటెన్యూల అపీళ్లపై సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 9

భారత రక్షణచట్టము, ప్రివెంటివ్ డిటెన్షన్ నిబంధనలూరాజ్యాంగ బద్ధమైనవికావంటూ ఛాలెంజిచేస్తూసుప్రీంకోర్టుకు దాఖలు చేసుకోబడిన 14 అపీళ్ళపై తీర్పు వాయిదా వేయబడింది.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 5 లోని 491 సెక్షన్ ప్రకారం బొంబాయి, పంజాబ్ హైకోర్టులందు డిటెన్యూలు సుప్రీంకోర్టు అపీలు చేసుకున్నారు.

నేడు అపీళ్ళపై వాదనలు వినడం పూర్తయినది. సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచివారు తీర్పును వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచిలో యీ న్యాయమూర్తులున్నారు: శ్రీ పి. బి. గజేంద్ర గడకర్, ఎ. కె. సర్కార్, కె. సుబ్బారావు, కె. ఎన్. వాంచూ, ఎం. హిదయతుల్లా, కె.సి. దాస్‌గుప్తా, జె. సి. షా.

25 టన్నుల చక్కెర మద్రాసుకు అక్రమ రవాణా
విజయవాడనుండి వెళ్తున్న 5 లారీలు నెల్లూరువద్ద అటకాయింపు

నెల్లూరు, ఆగస్టు 9

నెల్లూరువద్దగల పెన్నార్ చౌకీ పోస్టుపోలీసులు నిన్న రు. 27500 విలువగల చక్కెరను పట్టుకొని జిల్లా కలెక్టరుకు అప్పగించారు.

చక్కెర అయిదు లారీల్లో అక్రమముగా విజయవాడనుండి మద్రాసుకు రవాణా అవుతుండగా నిలిపట్టుబడిన చక్కెర 25 టన్నులు దట.

ఇండియాలో పెట్టుబడి పరిస్థితి పెరుగుదల
శ్రీ జి. ఎల్. మెహతా వెల్లడి

బొంబాయి, ఆగస్టు 9

భారతదేశంలో పెట్టుబడి పరిస్థితి చైనా దురాక్రమణ, కొత్త పన్నుల విధింపు ప్రభావం తీవ్రముగా పడకపోవటికి ప్రస్తుతం పరిస్థితి మెరుగు అవుతున్నదనీ, ఇండియాలోని, విదేశాలలోని పెట్టుబడి దారులనుండి తిరిగి విచారణలు అధిక మవుతున్నాయనీ భారత పెట్టుబడికేంద్రం అధ్యక్షుడు శ్రీ జి.ఎల్. మెహతాఇక్కడ పేర్కొన్నారు.

ఈ కేంద్రవార్షిక సర్వసభ్య సమావేశంలో మెహతాపై ప్రకటనచేశారు.

పెట్టుకున్న దరఖాస్తులపై వారి డిటెన్షన్ భారత రక్షణ నిబంధనల ప్రకారం సక్రమమని ఆ హైకోర్టులు తీర్పు లిచ్చి ఉన్నాయి. ఇందుపై సుప్రీం కోర్టుకు అపీలు చేయబడింది. ప్రాథమిక హక్కులను గురించిన అమలు విషయంలో డిటెన్యూలు ఏ కోర్టులోనూ దరఖాస్తు పెట్టుకునే హక్కులేదన్న రాష్ట్రపతి ఉత్తర్వు రాజ్యాంగంలోని 359 నిబంధన ప్రకారము సక్రమమైనదేనంటూ హైకోర్టులు తీర్పుఇచ్చి ఉన్నందున డిటెన్యూలు సుప్రీంకోర్టుకు అపీలు చేసుకున్నారు.

నేడు అపీళ్ళపై వాదనలు వినడం పూర్తయినది. సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచివారు తీర్పును వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ప్రత్యేక బెంచిలో యీ న్యాయమూర్తులున్నారు: శ్రీ పి. బి. గజేంద్ర గడకర్, ఎ. కె. సర్కార్, కె. సుబ్బారావు, కె. ఎన్. వాంచూ, ఎం. హిదయతుల్లా, కె.సి. దాస్‌గుప్తా, జె. సి. షా.

ఉత్తర బోర్నియోకు స్వాతంత్ర్యం

బ్రస్సెల్స్, ఆగస్టు 9

మలేసియా ఏర్పడినా ఆదివారకడ పోయినా ఆగస్టు, 31 వరకు ఉత్తర బోర్నియోకు సాధ్యమైనంత త్వరలో స్వాతంత్ర్యం లభించాలని క్రొత్తగా ఏర్పడిన ఈ కాలనీ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మద్రాసు అంధ విద్యార్థికి ఫుల్ బ్రైట్ ట్రావెల్ గ్రాంట్

మద్రాసు, ఆగస్టు 9

మద్రాసులో ఫుల్ బ్రైట్ ట్రావెల్ గ్రాంటు పొందిన తొలి అంధ విద్యార్థి శ్రీ జి. జయరామన్ సెప్టెంబరు తొలివారంలో అమెరికా వెళ్ళనున్నారు వాటర్ టౌన్ (మేసాచుసెట్సు) లోని అంధుల పెర్కిన్స్ స్కూలులో ఈయన ఏడాదిపాటు శిక్షణ పొందుతారు. అంధులకు విద్యా బోధనలో ఈయన ఆ స్కూలులో పొందే శిక్షణకు అయ్యే ఏడాది ఖర్చు ఆ స్కూలే భరిస్తుంది. ఈయన శిక్షణ పొందిన అనంతరం తిరిగివచ్చి మద్రాసు రాష్ట్రంలో గుడ్డివారికి చదువు చెప్పే పాఠశాలలో పనిచేస్తారు.

గత సంవత్సరం మద్రాసు యూనివర్సిటీలో ఇంగ్లీషులో ఎం.ఏ. డిగ్రీ తీసుకొన్న శ్రీ జయరామన్ పాళయం కొట్టయ్ అంధుల పాఠశాలలో గుడ్డివారికి చదువులు చెప్పటంలో డిప్లొమా సంపాదించారు. ఈయనకు ఎనిమిది సంవత్సరాల ప్రాయములోనే పైఫాయిడ్ జ్వరం వచ్చి కళ్లు పోయినవి. అప్పటినుంచి బ్రెయిలీలిపి సహాయంతో ఈయన చదువులు సాగిస్తున్నారు.

మద్రాసు రాష్ట్రములో అంధుల విద్యా బోధనకు అయిదు ప్రభుత్వ పరిగణన పొందిన స్కూళ్లు ఉన్నవి. గ్రుడ్డి పిల్లలకు చదువులు చెప్పటానికి ఏడు ప్రయివేటు స్కూళ్లు కూడా ఉన్నవి. వీటిలో 6-16 సంవత్సరాల మధ్య వయసుగల అంధబాలలు 800 మంది దాకా చదువుకొంటున్నారు.

సాంఘిక విద్యా ప్రాతిపదిక లక్ష్యం

స్థాయీ సంఘం తొలి నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

సాంఘిక విద్య నిరంతరం విస్తృతి చెందేదనీ, సాంఘిక మార్పులు, ఆధునిక జీవిత విధానం దృష్ట్యా కలిగే మార్పుల ప్రభావాలకు కారణమయిన ప్రతివిధానం సాంఘిక విద్యా విధానాన్ని రూపొందించేటప్పుడు దృష్టిలో పెట్టుకోవాలని సాంఘిక విద్య కేంద్ర సలహా సంస్థ శాలూకు స్థాయీ సంఘము తొలినివేదికలో పేర్కొన బడినది. రాజస్థాన్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ యం. యస్. మెహతా అధ్యక్షుడుగా ఈ సంఘం 1962 జూన్‌లో నెలకొల్ప బడింది. ఈ ఈ సంఘం తమ నివేదికను యిటీవలే సమర్పించింది.

సాంఘిక, ఆర్థిక, రాజకీయ జీవితాలలోని నిరంతరం మార్పు చెందే అతరాలను ప్రజలకు తెలియ చెప్పి అవసరమయిన సాంఘిక మార్పులు ప్రజలలో కలిగించడమే సాంఘిక విద్య ప్రధానలక్ష్యం. ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని, దేశభవిష్యత్ విషయంలో విశ్వాసాన్ని కూడ ప్రజలలో పెంపొందించాలి. దేశ వ్యవహారాలు, ప్రణాళికలు, ఆభివృద్ధి కార్యక్రమాల పట్ల సాంఘిక పునర్నిర్మాణ కార్యక్రమాలలోనూ ప్రజలు విశ్వాసాన్ని ప్రదర్శించడానికి సాంఘికవిద్య తోడ్పడాలి. పని, విశ్రాంతి, వినోదం అనే జీవితంలోని ముఖ్యకారణాల దృష్ట్యా సుఖజీవితయాత్రకు అది తోడ్పడాలి. ప్రజల అవసరాలు ప్రాంతానికీ ప్రాంతానికీ వేరుగా వుంటాయి కాబట్టి సాంఘిక విద్యా కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉండాలి. 1. నిరక్షరాస్యతను, అజ్ఞానాన్ని తొలగించటానికి అక్షరాస్యత పెంపుదల కార్యక్రమాలలో ప్రధానభాగంగా వుండాలి. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పౌర సమస్యలను గురించి బృంద చర్చలు ఏర్పాటు చేయాలి. కొత్తగా అక్షరాస్యులయిన వారికి గ్రంథాలు తయారు చేయాలి. పఠితల, రచయితల క్లబ్బులుఏర్పాటు చేయాలి. పఠన మందిరాలు, గ్రామ రేడియోసెట్లు, నెలకొల్పాలి. ఫిల్ము ప్రదర్శనలు, మ్యూజిక్ లాంతరు ప్రదర్శనలు, సంచార ప్రదర్శనాలు యేర్పాటు చేయాలి. పోస్టర్లు ప్రదర్శించ బడాలి.

2. ప్రపంచంలో కలుగుతున్న సాంఘిక మార్పులు, భారత దేశములో వాటి అవసరం గురించి ప్రసంగాలు, బృంద చర్చలు ఏర్పాటు చేయాలి. సాంకేతికమార్పులు వైజ్ఞానికచర్చలు. కులం, కుటుంబ నియంత్రణలకు సంబంధించిన మార్పులపై చర్చలు.

3. యువజన క్లబ్బులు, స్త్రీల క్లబ్బులు, బాలల సంఘాలు, సహకార సంఘాలు ఏర్పర్చి ప్రజలకు గ్రామ వ్యవస్థలను గురించి బోధించాలి.

4 ప్రజల ఆరోగ్యాన్ని అభివృద్ధిచేసే వినోద కార్యకలాపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వుండాలి. ఈ సంప్రదాయ సిద్ధమయిన జానపద కళలు, నాటకాలు, నృత్యాలు, పాటల పరిపోషణకు ప్రత్యేక కృషి జరగాలి.

5. కొండజాతుల వారూ, వెనుకబడినవారూ యితర ప్రజల స్థాయిని అందుకోటానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలి.

శోభకృత్ సం॥ శ్రావణ బ॥ షష్ఠి రా 8-20 రేవతి సా 4-56 ఉ॥శే 7.18 వరకు
(శాలివాహన శకము: 19-5-1885, 10-8-1968 శని వారము

"అదిలెస్సగవిడచి ప్రకృతి కుదక నిశాకలనమును రుచిపోపగ దనకుం బదిలుఁడయి చూడ నేర్చిన విదితంబగుదాని తోడి వేర్పాటనఘా."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
10 ఆగస్టు 1968
శని వారము

పంచాయతి పరిపాలన

—(o)—

రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా గ్రామ సభ, గ్రామ పంచాయత్ నిర్వహించే పత్రిను గురించి ప్రాంతీయ అధ్యయన శిబిరములో యిటీవల చర్చ జరిగినది; యీ ప్రాంతీయ అధ్యయన శిబిరములో దక్షిణ భారతపు ఐదు రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు పాల్గొనినారు. రాజకీయ ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా గ్రామసభ నిర్వహించే పాత్రను గురించి హైదరాబాద్ నగరమునందు ప్రాంతీయ అధ్యయన శిబిరములో జరిగిన చర్చను సమీక్షించుచు కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖ పంచాయతి రాజ్ మంత్రి శ్రీ యస్.కె. డే వెల్లడించిన అభిప్రాయాలు పంచాయత్ రాజ్‌తో సంబంధముగల ప్రతివారును శ్రద్ధగా గమనించదగినవి. కేంద్ర సమాజాభివృద్ధిశాఖ, పంచాయత్ రాజ్య మంత్రి అభిప్రాయపడినట్లు పంచాయతి రాజ్యము ప్రజలచే యేర్పడినట్టిది; ప్రజల కొరకు ఉద్దేశించినట్టిది; ప్రజలదే పంచాయతి రాజ్యము; అంతేగాక ప్రజలతోకూడినట్టిది పంచాయతి రాజ్యము. అందుచేత పంచాయతి రాజ్యపు యీ ప్రధాన ఆశయాలు సక్రమముగా అమలు జరిగినచో ప్రజల ఆశలు, మనోభావాలు అశ్రద్ధ చేయబడే ప్రమాదము ఉత్పన్నము కాబోదు. ఒకవేళ అట్టి ప్రమాదము ఉత్పన్నము అయినచో పంచాయతి రాజ్యము సమర్థవంతముగా పనిచేయుట లేదనీ, అవకతవకలు జరుగుచున్నవని చెప్పకతప్పదు; కేంద్ర ప్రభుత్వపు సమాజాభివృద్ధిశాఖ, పంచాయతిరాజ్ మంత్రి శ్రీ డే చెప్పినట్లు యీ అవకతవకలు, అసమర్థత ప్రజలలో తప్పనిసరిగా అసంతృప్తిని, నిస్పృహను కలిగించగలవు.

అందుచేత శ్రీ యస్.కె. డే అధ్యయన శిబిరపు చర్చను సమీక్షించుచు తెలిపినట్లు గ్రామసభ, పంచాయత్ సమర్థవంతముగా పనిచేయుటకు తగినవాతావరణమును కల్పించవలసి యున్నది. ఇందుకొరకు అనగా పంచాయత్‌ల సమర్థతకు తగిన వాతావరణమును సృష్టించుట కొరకు విజ్ఞత కలిగిన ప్రజల అభిప్రాయాలను సమీకరించవలెననని శ్రీ యస్.కె. డే వ్యక్తీకరించిన అభిప్రాయము సమంజసముగా నున్నదని చెప్పవచ్చును. గ్రామ ప్రజల శక్తిని కేంద్రీకరించుట వలన, గ్రామస్థాయిలో ప్రజల ఆశలను, ఆశయాలను, అవసరాలను, సమస్యలను అవగతము చేసుకొనుట వలన గ్రామసభను క్రియాశీలముగల దానిగా, చైతన్యవంతమయిన సంస్థగా రూపొందించవచ్చును. శ్రీ డే తమ ఉపన్యాసములో అభిప్రాయపడినట్లు యెల్లప్పుడు ప్రజల దృష్టిని ఆకర్షించడానికి యేదో వొకటి ఉండక తప్పదు; చేయడానికి గాని, ఆలోచించడానికి గాని యేదీ లేని శూన్య పరిస్థితి నిజముగానే ప్రజాస్వామిక వ్యవస్థలో జడత్వమును తదితర అనర్థాలను కలిగించగలదు.

ప్రజలు ప్రత్యక్షముగాపాల్గొనెడి ప్రజాస్వామ్యము నురూపొందించుట పంచాయతి రాజ్యము యొక్క ప్రధానమయిన ఆశయమని కేంద్ర ప్రభుత్వ సమాజాభివృద్ధి శాఖ పంచాయతి రాజ్ మంత్రి అన్నారు. కొద్దిరోజుల క్రిందట ఢిల్లీలో జరిగిన వివిధ రాష్ట్రాల పంచాయత్ రాజ్ మంత్రుల సమావేశములో ప్రసంగించుచు "అధికారుల పెత్తనము" వలన, కాగితాల మీది ఆజ్ఞల వలన పనులు జరగవనియు పంచాయతి రాజ్యములో ప్రజలకు సంపూర్ణమయిన అధికారము, ప్రాతినిధ్యము లభించవలెననియు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఉద్బోధించినారు. వ్యవసాయ ఉత్పత్తి తగ్గిపోవుచున్నదని, మన ప్రణాళికలఅంచనాలు వ్యావసాయిక రంగములో సఫలమగుటలేవని ఆందోళనపడుచున్నాము. కాని గ్రామస్థాయిలో తగిన కృషి జరిగి, రైతులకు కావలసినంత ప్రోత్సాహము లభించినచో యింత ఆందోళన పడవలసిన పని యుండదు. పంచాయత్‌ల ద్వారా యీ కృషి, యీ ప్రోత్సాహక కార్యక్రమాలు సమర్థవంతముగా జరుగుటకు తగిన చర్యలను తీసుకొనవలసి యుండును. కొద్ది నెలల లోనే మన రాష్ట్రములో యిరవై వేల గ్రామాలయందు పంచాయతి యెన్నికలు జరుగనున్నవి. పంచాయతి రాజ్యానికి రోజురోజుకు యినుమడించుచున్న ప్రాధాన్యత దృష్ట్యా యీ యెన్నికలను కుల మత కక్షులకు, రాజకీయ ముఠాలకు, వర్గ విభేదాలకు అతీతముగానిర్వహించి, పంచాయతి రాజ్యమును పరిశుద్ధముగా నడుపవలసి యుండును.

కాశ్మీర్ మంత్రుల శాఖల పునర్ విభజన

శ్రీనగర్, ఆగస్టు 9

జమ్మూ-కాశ్మీర్ మంత్రి మండలి సభ్యులకుగల ప్రభుత్వశాఖల కాశ్మీరు ప్రధాని బక్షీ గులామ్ మహ్మద్ పునర్ విభజించారు.

జమ్మూ-కాశ్మీరులో ప్రస్తుతమంత్రి మండలి ఏర్పరచబడి రెండు సంవత్సరాలైంది. బక్షీ గులామ్ మహ్మద్ తన హోం, జనరల్ అడ్మినిస్ట్రేషన్, ప్లానింగ్ పోర్టు ఫోలియోలుకాక అదనముగా వాణిజ్య పరిశ్రమల శాఖల శ్రీ డి. పి. ధార్ నుండి తీసుకున్నారు. శ్రీ ధార్‌కు ఆహార వ్యవసాయ సహకార సప్లైధరల కంట్రోల్ శాఖలు ఇవ్వబడినవి.

విద్యామంత్రి సాదిక్‌కు లఢక్ వ్యవహారాలు ఇవ్వబడినవి. లఢక్ ప్రధానలామా కుషక్ బాకులా స్టేట్ మంత్రిగా ఉంటారు.

తారాపూర్ అణు విద్యుత్ కేంద్రం

వాషింగ్‌టన్, అగస్టు 9

తారాపూర్‌లో 380 మెగావాట్ల అణు విద్యుచ్ఛక్తి కేంద్ర స్థాపనకు యునైటెడ్ స్టేట్సు ఇండియాలమధ్య నేడు ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందముపై భారత ప్రభుత్వ ప్రధాన శ్రీ బి.కె. నెహ్రూ సంతకం చేశారు.

గ్రామవలంటీరు దళం, రక్షణ శ్రామిక బ్యాంకుల పథకాలు

ప్రజా సహకారాన్ని పటిష్ఠం చేయడానికి చర్యలు

హైద్రాబాద్, ఆగస్టు 9

గ్రామ వలంటీరు దళం, రక్షణ శ్రామిక బ్యాంకుల పథకాలకు లభించిన ప్రజా సహకారాన్ని పటిష్ఠంచేసి, పెంపొందించడానికి తీసుకోదగు చర్యలు మద్రాసు మహారాష్ట్ర, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు అధ్యయన శిబిరం నిన్న పరిశీలించింది ఈ శిబిరం మూడు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది.

గ్రామ వలంటీరు దళంలో 1.66 కోట్లమంది పురుషులు, 4.8 లక్షల మంది స్త్రీలు చేరడం ముదావహమనీ, యువజన క్లబ్బులు, మహిళామండళ్ళు ఈ పథకాల నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించగలవనీ సభ్యులు అభిప్రాయపడ్డారు.

పంచాయితీ భూములు కంపోస్టు ఎరువులు, కాయకూరలు, పళ్లు పెంపకం, వంటచెరుకు చేవల ఉత్పత్తి, గ్రామ చెరువులు మొదలయిన వాటి అభివృద్ధి చేయడం ద్వారా వ్యవసాయోత్పత్తులను, గ్రామ సంపదను పెంపొందించడంలో వలంటీర్ దళం, శ్రామిక బ్యాంకులను ఏవిధంగా ఉపయోగించుకోవాలన్న విషయం పై చర్చ జరిగింది. సామూహిక విద్యా పథకము ప్రయోజనకరంగా ఏ విధంగా మలుపరచాలన్న విషయంపై కూడ చర్చ జరిగింది.

రేడియోగ్రామ గోష్ఠులను పెంపొందించి, రక్షణ శ్రామిక బ్యాంకులకుగ్రామ అధ్యాపకుల విరాళంతో విద్యాదానం పథకం క్రింద వయోజన విద్యా తరగతులను నిర్వహించాలని కొందరు సభ్యులు సూచించారు. సంఘంలోని బలహీన వర్గాలకు నష్ట కలిగే విధంగా రక్షణ శ్రామిక బ్యాంకును వుపయోగించరాదనీ, ఆ బ్యాంకు నిర్వహించే పనులు గ్రామ ప్రజలందరి శ్రేయస్సుకూ పనికి వచ్చేవిగా వుండాలని సూచించారు. గ్రామ అంగబలాన్ని పూర్తిగా వినియోగించుకుని, గ్రామ ప్రాంతాలలో ఉపాధి సౌకర్యాల పెంపుదలకు, గ్రామాభివృద్ధి కార్యక్రమాలనురక్షణ శ్రామిక బ్యాంకు కార్యకలాపాలతో జతపరచాలని సూచించారు.

గ్రామసభ

ప్రజాస్వామిక వ్యవస్థలో గ్రామ సభ యొక్క పాత్రను గురించి చర్చ జరిగింది. గ్రామస్థాయిలో ఆసభ దాని కార్యవర్గమైన పంచాయితీతో వివిధ కార్యక్రమాల ప్లానింగు నిర్వహణలను గురించి చర్చించడమేగాక పాల్గొనాలని సమావేశం అభిప్రాయపడింది.

ఆర్థిక ప్రజాస్వామ్యం

సాంఘిక ప్రజాస్వామ్యానికి ఆర్థిక ప్రజాస్వామ్యం ప్రాతిపదికఅన్నఅంశం కూడా యీ అధ్యయన శిబిరములో చర్చకు వచ్చింది. సాంఘిక ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచడంలో సహకార రంగం వహించగగు పాత్రను గురించి చాలా మంది ప్రతినిధులు ప్రసంగించారు. ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగైతేనే తప్ప కులతత్వం, భాషాతత్వం, ప్రాంతీయతత్వం నిర్మూలించబడవని అందరూ అంగీకరించారు. అందువల్ల గ్రామసీమలలోని ప్రజలకు ఆర్థిక సహాయం సమకూర్చడములో సహకార సంఘాలు తోడ్పడగలవని వారుభావించారు.

వ్యవసాయ పనులకు పరపతి సౌకర్యాలు కల్పించడంలోనేగాక, ప్రాసెసింగ్, మార్కెటింగు, సేద్యం-యీ మొదలయిన రంగాలలో కూడా సహకార సంఘాలు ప్రముఖపాత్ర వహించాలని కేంద్ర సహకారశాఖ ఉపమంత్రి, శ్రీఎస్.డి. మిశ్రా ఈచర్చలో ప్రసంగిస్తూ అన్నారు.

సంపదను సమాజంలో అందరికీ సమంగానూ, న్యాయంగానూ పంపిణీ చేయడంలోనూ, ఆర్థిక ప్రజాస్వామిక వ్యవస్థను ఏర్పరచడంలోనూ సహకార కృషి దోహదమవుతుందని వివిధ రకాల సహకార సంఘాలు అంటే పారిశ్రామిక సహకార సంఘాలూ, గృహ నిర్మాణ సహకార సంఘాలూ, రవాణా సహకార సంఘాలూ, నిత్యావసరం వస్తు సహకార సంఘాలూ, కార్మిక సహకార సంఘాలూ నిర్వహించాయని శ్రీ మిశ్రా అన్నారు.

కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖా మంత్రి శ్రీ ఎస్.కె. డే యీ అంశంపై ప్రతినిధులు వెలిబుచ్చిన భిన్నాభిప్రాయాలను సమీక్షిస్తూ, ఆర్థిక ప్రజాస్వామ్యం ఏర్పడితేనేతప్ప సాంఘిక ప్రజాస్వామిక మేర్పడజాలదన్నారు. పల్లికు రంగం పూర్తులు లేకుండా విస్తృతమయితే, అది దాస్యానికి దారితీయవచ్చుననీ, పల్లికుప్రైవేట్ రంగాలను సమస్థితిలోవుంచే శక్తిగా సహకార రంగం ఉపకరిస్తుందని శ్రీ డే చెప్పారు.

అంగబలం

గ్రామప్రాంతాలలో అంగబలాన్ని వినియోగించుకోవడంలో శక్తి వహించని సమాజం బలహీన సమాజమని శ్రీ డే వర్ణించారు. అంగబల వినియోగం, స్థానికాభివృద్ధి కార్యక్రమాలతోరక్షణ శ్రామిక బ్యాంకును ముడి పెట్టేందుకు గల అవకాశాన్ని గురించి పరిశీలనజరపాలని శ్రీ డే కోరారు.

దుకాణాల సవరణ బిల్లు

వచ్చే అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదనకుమంత్రిగురుమూర్తి హామీ

హైదరాబాద్, ఆగస్టు 9

ఆంధ్ర ప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల సమాఖ్య కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం కార్మికమంత్రి శ్రీ బి. విగురుమూర్తిని నిన్న కలుసుకొని ఎస్టాబ్లిష్‌మెంట్లు సవరణ బిల్లును గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

అట్టిబిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపబడినదనీ, వచ్చేశాసనసభ సమావేశంలో దాన్ని శాసన ప్రవేశపెట్టనుని మంత్రి హామీయిచ్చారు.

మిత్ర హిందీ విద్యాలయ కార్యవర్గ ఎన్నికలు

హైదరాబాదు, ఆగస్టు 9

శ్రీ రెబ్బ అజయ్య అధ్యక్షతన జరిగిన మిత్ర హిందీ విద్యాలయ సమావేశంలో యీ క్రిందివారు ఆయా పదవులకు ఎన్నికయినారు:

శ్రీ బి. రామదాసు (అధ్యక్షుడు), టి. అజస్వామి [ఉపాధ్యక్షుడు], జి. శంకర్ రావు [కార్యదర్శి], ఎస్. సత్యనారాయణరావు(సహాయ కార్యదర్శి) బి. జానకిరామ్ [కోశాధికారి].

తెల్లని ఖడ్గమృగము

బెర్లిన్, ఆగస్టు 9

బెర్లిన్‌లోని జంతుప్రదర్శన శాలలో యీ మధ్యనే రెండు తెల్లని ఖడ్గమృగాలని సేకరించారు. ఏనుగు తర్వాత పెద్దవయిన ఈ జంతువు ఆఫ్రికన్ అడవులలో 1,200 మాత్రమే ఉన్నాయి. వీటిని సేకరించినజంతు ప్రదర్శనశాలలు కూడా కొద్దిగా మాత్రమే ఉన్నాయి. (గ్లోబల్)

కర్నూలు జిల్లా రచయితల సమావేశం

(మా విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 9

"జాతీయ రక్షణదృష్ట్యా రచయితలు, రచయిత్రులు దేశభక్తిప్రబోధాలను గురించి ముఖ్యంగా రచించాలని"ఇటీవల ఇక్కడ జిల్లా రచయితల సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశానికి జర్నలిస్టు శ్రీ ఆర్.వి. శేషాద్రి అధ్యక్షత వహించారు. స్థానిక "యువజ్వాల" పత్రిక కార్యాలయంలో జిల్లా రచయితల సమావేశం ఏర్పాటు చేయబడినది.

"యువజ్వాల" పత్రిక సంపాదకుడు శ్రీ బి. కృష్ణమూర్తి స్వాగతం తెలుపుతూ రచయితల బాధ్యతలను రచనలను గురించి వివరించారు.

అమ్మకంపన్ను చట్టం పట్ల నిజామాబాద్ వర్తకుల ఆందోళన

నిజామాబాద్, ఆగస్టు 9

ఆగస్టు ఒకటవ తేదీనుండి అమలులోనికివచ్చిన అమ్మకంపన్ను (సవరణ) చట్టంపట్ల నిజామాబాద్ వర్తకసంఘం ఆందోళనను వ్యక్తపరిచింది.

ఈ చట్టంలోని అనేక విషయాలపై స్పష్టీకరణలు చేయవలసిఉందని యీ సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది. వర్తకసంఘానికిగల అనుమానాలను నివృత్తిచేసే పర్యంతరం ఈ చట్టం అమలును రద్దుచేయాలని కోరారు.

ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశం ప్రారంభం

శ్రీ కామరాజ్ ప్రతిపాదనకు పలువురు సభ్యుల సాధారణాంగీకార వైఖరి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

కాంగ్రెసు సంస్థలోని బలహీనతల్ని నిర్మూలించే దుకు తగు చర్యలను సూచించగల ఒక పరిశీలక సంఘాన్ని నియమించాలని కోరుతూ శ్రీ ఎస్.ఎన్. మిశ్రా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఈ ఉదయం జరిగిన 4 గంటల రహస్య సమావేశంలో ఆలిండియా కాంగ్రెసు కమిటీ పరిశీలించింది.

శ్రీఎస్.ఎన్. మిశ్రా మరి 88గురు కలిసి ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశాన్ని కయి అభ్యర్థించి ఉన్నందున నేడుసేపు ఎ.ఐ.సి.సి. ప్రత్యేకసమావేశాలేర్పాటు చేయబడ్డాయి.

ఈ ఉదయం సర్పూ భవనంలోఎ.ఐ.సి.సి. ద్విదినప్రత్యేకసమావేశాలు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఉదయం సమావేశం నాల్గు గంటలపాటు జరిగి తిరిగి సాయంత్రానికి వాయిదా పడింది. ఉదయము 8 గంటలపాటు ప్రధాని శ్రీ నెహ్రూ సమావేశంలో పాల్గొన్నారు. అయితే శ్రీ నెహ్రూగాని హైకమాండు సభ్యులెవరూగాని చర్చల్లో ప్రసంగించలేదని తెలుస్తున్నది. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రతిపాదనను ఎ.ఐ.సి.సి.సభ్యులు కొందరు ప్రశంసించినట్లు కూడా తెలుస్తున్నది.

(కాంగ్రెసు కార్యవర్గం అధికారములోఉన్న కొందరు ప్రముఖులు వైఫల్యానికి సంస్థకోసం కృషిచేయాలన్న శ్రీ కామరాజ్ ప్రతిపాదనను పరిశీలించి స్పష్టమైన ఒక స్వరూపమిచ్చి రేపటి ఎ.ఐ.సి.సి అందజేయుచున్నది.

కాంగ్రెసు అధ్యక్షుల్లో కార్యకర్తల్లో పొరబాట్లేమీలేవని సంస్థాగతముగా వ్యక్తిగత కీచులాటల్ని నిర్మూలించగలిగితే కాంగ్రెసుమళ్ళీ పూర్వపు గౌరవ ప్రాముఖ్యస్థానం సాధించగలదనీ పలువురు అభిప్రాయపడ్డారనీ తీర్మాన ప్రతిపాదకుడు శ్రీ మిశ్రా కూడా శ్రీ కామరాజ్ ప్రతిపాదనను బలపరిచారనీ తెలుస్తున్నది.

ఇటీవల జరిగిన ఉపఎన్నికల ధోరణులను క్షుణ్ణముగా విచారించి సంస్థాగతమైన బలహీనతల్ని తొలగించే సూచనలతో నివేదికను వచ్చే ఎ.ఐ.సి.సి. సమావేశానికి అందజేసేటట్లు 11 గురు సభ్యులు గల సంఘాన్ని నియమించాలని శ్రీ మిశ్రా తనతీర్మానంలోకోరారు. కాంగ్రెసు బలహీనతలు వైకమాండుకు తెలుసుననీ పైగా శ్రీ నందా అధ్యక్షతన కాంగ్రెసు అధ్యక్షుడు ఇదివరకే ఒక కమిటీని నియమించాడనీ కాగా ఈ కొత్త తీర్మానం అనవసరమని శ్రీ భగవతఝా ఆజాద్ ప్రభృతులు కొందరు అభిప్రాయము వెల్లడించారట.

సర్పూ భవనం అంతా ఎ.ఐ.సి.సి. సమావేశాహడావుడులతో క్రిక్కిరిసిపోయింది. పార్లమెంటు సభ్యులందరూ కూడా హాజరైనారు.

చక్కెర బ్లాక్ మార్కెట్ దార్లపై కఠిన శిక్షలు గైకొనాలి: కార్పొరేషన్ సభ్యులఅభ్యర్థన

హైదరాబాదు, ఆగస్టు 9

చక్కెరను అక్రమంగా నిల్వచేసే వారిపై నా, బ్లాకుమార్కెట్‌లోవిక్రయించే వారిపైనా కఠిన శిక్షలు గైకోవాలని నిన్న జరిగిన హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో సభ్యులు కోరినారు.

బంటనగరాలలో చక్కెరకొరతపై మూడు నెలలక్రితం సోషలిస్టుసభ్యుడు శ్రీ దేవేందరుపురి గోస్వామి చేసిన తీర్మానంపై జరిగిన చర్చసందర్భంగా పై అభ్యర్థన చేయడం జరిగింది.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి అధ్యక్షత వహించారు.

ప్రస్తుత పరిస్థితిని ఆసరాగా తీసుకొని అధిక లాభాలు పొందడానికి ప్రయత్నిస్తున్న సంఘ వ్యతిరేక, విజాతీయ శక్తులపై కఠినచర్య తీసుకొని, పరిస్థితులను అదుపులోనికి తీసుకోవాలని శ్రీగోస్వామి తమ తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఒకవంక కండసారి పరిశ్రమమరియు తెలంగాణాప్రాంతంలో బ్రహ్మాండమైన చక్కెర ఫ్యాక్టరీ ఉండగా ప్రజల అవసరాలను అధికారులు తీర్చలేకపోవడం, మీదుమిక్కిలి సంఘ వ్యతిరేకశక్తుల స్వైర విహారానికి దోహదపడడం అత్యంత విచారకరమైన విషయమని శ్రీగోస్వామి పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ గోదాములుఉన్నట్టి నగరంలో పుష్కలముగా చక్కెర ఉన్నదన్నారాయన.

నగరానికి 14 వేల సంచుల మేరకు చక్కెర అవసరం కాగా ప్రభుత్వ 18 వేల చక్కెర సంచుల సరఫరా చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ, సామాన్యపౌరుడు తనకు కావలసిన చక్కెర కోటాను పొందలేకపోతున్నాడు.

సంఘ వ్యతిరేకశక్తులకు ప్రభుత్వ దోహదం

ఈ చక్కెర కొరతకు సంఘ వ్యతిరేకశక్తులు కారణమనీ బ్లాకుమార్కెటుదార్లకు ప్రభుత్వం ఇదివరకేఎక్కువ అవకాశం ఇచ్చినదని శ్రీ గోస్వామి ఆరోపించారు.

మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న చౌక ధరల దుకాణాలకు కావలసిన చక్కెరను ప్రభుత్వం సరఫరా చేయలేకపోవడం అతి శోచనీయమైన విషయమనీ, నగరంలోని 180 చౌక ధరల దుకాణాలను ప్రభుత్వం విస్మరించడంవల్ల సామాన్య పౌరుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడని శ్రీగోస్వామి వివరించారు.

ప్రస్తుత చక్కెర సమస్య పరిష్కారానికైముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి, తదితరులను కలుసుకోవాలని శ్రీ కె నరసి హోచారి [కాం] సూచించారు.

సికింద్రాబాదు డివిజన్‌లోని చౌక ధరల దుకాణాలు బాగా పనిచేస్తున్నాయని శ్రీ వై. వెంకయ్య [కాం] పేర్కొన్నారు. ఈ దుకాణాలకు చక్కెర కోటాను తగ్గిస్తూ ప్రభుత్వం జోక్యం కలిగి చుకోవడంవల్ల పరిస్థితి ప్రాతికూల్యముగా తయారైనదని ఆయన చెప్పారు. కృత్రిమమైన ఈ చక్కెర కొరతకు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా ప్రభుత్వం చక్కెర పంపిణీ చేయడమే మూలకారణమన్నారు.

బ్లాక్ మార్కెట్ దార్లతో అధికారుల పొత్తు

ఈ బ్లాకు మార్కెట్‌లో కొంత మంది అధికారులకు సంబంధం ఉందని శ్రీ సత్యనారాయణశాస్త్రి [కాం] ఆరోపించారు.

ప్రభుత్వం చౌకధరల దుకాణాలను వ్యతిరేకిస్తున్నప్పుడు కార్పొరేషన్ వాటిని నడపవలసిన అవసరమేమి లేదని శ్రీ కె.లక్ష్మీనారాయణ [ఇండి] తీవ్రంగా చెప్పారు.

చౌక ధరల దుకాణాలపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న ప్రాతికూల్యవైఖరిని శ్రీ నజీరొద్దీన్, శ్రీ అవాసీ, శ్రీ జైస్వాల్ విమర్శించారు.

అనంతరం సభ్యులు ఒక తీర్మానం చేశారు. చౌకధరల దుకాణాలద్వారా పంపిణీ చేయడానికయి కార్పొరేషనుకు కేటాయించిన చక్కెర కోటాను హెచ్చించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఆమోదించబడినది.

(ఎ.ఎన్.ఎస్)

రాష్ట్రమంత్రులకు ఉపాధ్యాయ ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 9

ఎయిడెడ్ సంస్థల మేనేజ్‌మెంటు, ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘం తరపున ఒక సంయుక్త ప్రతినిధివర్గము ఆగస్టు 6వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని, విద్యా మంత్రి శ్రీ పి. వి. జి. రాజును కలుసుకుంది.

ఏప్రిల్ ఒకటవ తేదీనుండి నెలసరి గ్రాంట్లు చెల్లించడం నిలిపివేయడమ వల్ల ఉపాధ్యాయులు. మేనేజ్‌మెంటు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.

మంత్రులు సావధానముగా విన్నారు. తగు చర్య గైకొంటామని హామీ ఇచ్చారు.

ఆ తర్వాత ఈ ప్రతినిధివర్గం విద్యాశాఖ కార్యదర్శిని, డి. పి. ఐని, జాయింట్, డిప్యూటీ డైరెక్టర్‌ను, విద్యాశాఖ డిప్యూటీ కార్యదర్శినీ, విద్యాశాఖ ఆర్థికసలహాదారునుకలుసుకున్నారు.

ఏప్రిల్ 1 నుండి ఎప్పటివిధంగా నెలసరి గ్రాంట్లు ఇవ్వడానికి విద్యాశాఖాధికారులు వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది. ఈ సంయ

అంజలిలో చూడండి

నేడు, రేపు

ఉ॥ 10-30 గం.

ప్రత్యేక ఆటలు:

భలేరాముడు

(తెలుగు) కొత్త పింటు

తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి.

ప్రవేశరుసుము: 0-40, 0-80, 1-20, 1-60.

20 వారం

వసంత్ సిల్క్

లలితా శివజ్యోతి ఫిల్మ్స్ వారి

లవకుశ

నిర్మాత: ఎ. వెంకటరెడ్డి-సి. పుల్లయ్య, సి. యస్. రావు

ప్రతిరోజు 3 ఆటలు

2 గం. 6 గం. 9-45 గం.

9 వ సంయుక్త వారం

ఆర్. సి. తల్వార్స్:

ఏక్ దిల్ సౌ అఫ్సానే

నిర్మాత, దర్శకుడు: ఆర్. సి. తల్వార్.

సంగీతం: శంకర్-జైకిషన్.

తా: రాజ్ కపూర్, వహీదా రెహమాన్, లలితాపవార్, టున్‌టున్.

అశోక్ పటరాజ్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 3-00, 6-15, 9-30

2వ వారం!

రీగల్-బారంగాబాద్

—రామకృష్ణా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం

ఉత్తమ చిత్రాల వారి:

బిన్ బాదల్ బర్సాత్

Uttam Chitra

ASHA PAREKH BISWAJIT NISHI MEHMOOD

Bin Badal Barsaat

తా: ఆశాపరేఖ్, బిశ్వజిత్, నిషి, దేవకిషన్, మహమూద్.

దర్శకత్వం: జ్యోతిస్వరూప్.

సంగీతం: హేమంత్‌కుమార్.

పాటలు: షకీల్.

జమ్‌ఖుద్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

రెండు థియేటర్లలో ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

-శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

14 వ వారం

కుటుంబములకు హాస్యాన్ని చేయు ఉత్తమ చిత్రం.

వాసు ఫిల్మ్స్ (మద్రాసు)

భరోసా

ASHA PAREKH SURU DUTTY

Bharosa

తా: గురుదత్, ఆషాపారిఖ్, మహమూద్, సుభాఖోటె.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్-హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

16 వ సంయుక్త వారం!

టాకీ వాకర్స్:

కౌన్ అప్నా కౌన్ పరాయ

సంగీతం: రవి. లిరిక్స్: షకీల్.

తా: వహీదా రెహమాన్, జానీవాకర్, విజైకుమార్, నిరూపరాయ్, షమ్మి, సాగర్ సింగ్.

లిబర్టీ-హైదరాబాద్ & ప్రకాష్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు శ్రీశాయ్ టాకీస్ బోలారం సాగర్ నాందేడ్

—శ్రీబాలాజీ పిక్చర్స్ విడుదల.

సైన్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులు

న్యూఢిల్లీ, ఆగస్టు 9

ప్రభుత్వంచేత గుర్తించబడిన ఇంజనీరింగు కళాశాలలలో ఆఖరి సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు, భారత విమానదళం టెరిటోరియల్ శాఖలో తాత్కాలిక కొద్దికాలపు కమిషన్లను మంజూర్ చేయబడుతాయి.

దినాదినాభివృద్ధి చెందుతున్న విమానదళంలో ఇంజనీరింగు ఆఫీసర్ల అవసరాలను తీర్చటానికిగాను కొత్తగా ప్రవేశపెట్టిన ఈ "సైన్యంలో ఇంజనీరింగు విద్యార్థుల ప్రవేశపథకం" ఫలితమే యిది

భారతదేశంలోని అన్ని ఇంజనీరింగు కళాశాలలకు ఈ పథకం వర్తిస్తుంది. ఈ సాంకేతిక సంస్థలను వివిధ మండలాల కిందకువిభజించారు ప్రిన్సిపాలు సిఫారసుచేసిన విద్యార్థులు ఈ కమీషన్లను మంజూరు చేయటానికి తగినవారేనా అనేది నిర్ణయించటానికని విమానదళ సీనియర్ ఆఫీసరునాయకత్వంకిందఎన్నికబృందం ఒకటిప్రతిమండలములోను పర్యటిస్తుంది. విమానదళ ఎన్నికబోర్డులు ఆఖరికి ఎన్నికచేసిన వారు వైద్యరీత్యా తగినవన్నట్లయితే, వారికి పైలెట్ ఆఫీసర్ హోదాలో తాత్కాలిక కమిషన్ మంజూరుచేయబడుతుంది. ఆ హోదాకు యివ్వబడే జీతం రూ. 400 వారికిగూడా యివ్వబడుతుంది.

నాగసాకి పౌరుల ప్రార్థనలు

నాగసాకి, ఆగస్టు 9

సరిగా 18 సంవత్సరాలక్రితము అణ్వస్త్రం ప్రయోగింపబడిన సమయానికి అదేక్షణానికి నేడు స్థానిక కాలమాను ప్రకారం 11.02 లకు నాగసాకిలోని దేవాలయాలు, చర్చిలన్నింటా గంటలు మ్రోగాయి; హార్బర్లలోను ఫ్యాక్టరీల్లోను సైరనులు మ్రోగాయి. నగరంలోని 380000 మంది ప్రజలు ఒకనిమిషం మౌన ప్రార్థనలు జరిపారు. నాగసాకిలో అణుబాంబు ప్రయోగించబడి 75 వేల మంది చనిపోయారు. అంతకుక్రితము మూడుదినాలముందే హిరోషిమాపై తొలి అణుబాంబు ప్రయోగించబడింది

మలేషియా ఫెడరేషన్ ప్రతిపాదన

సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ సమాలోచనలు

న్యూయార్క్, ఆగస్టు 9

మలేషియా ఫెడరేషన్ ప్రతిపాదనను గురించి బ్రిటన్, ఇండోనీషియా, మలయా, ఫిలిప్పీన్స్ ప్రతినిధులతో ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ నిన్న చర్చలు జరిపారు.

మలేషియా ఫెడరేషన్ ఆగస్టు 31న నిర్మాణం కావాల్సి ఉన్నందున అందులో భాగంగా ఉండే ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రజల అభిప్రాయాలను గురించి సమితి ధ్రువపరచుకొనాలంటూ మలయా, ఫిలిప్పీన్స్, ఇండోనీషియాలు కావించిన అభ్యర్థనకు ఉథాంట్ బహుశా నేడే జవాబు పంపి చగలడని తెలుస్తున్నది.

కెనెడీకి శిశు వియోగం

బాస్టన్, ఆగస్టు 9

మూడుదినాలక్రితం నలుబుపూర్తిగా నిండకుండానే అమెరికా అధ్యక్షుని సతీమణి జాక్విలిన్ ప్రసవించిన మగశిశువు నేడు ఆసుపత్రిలో చనిపోయినట్లు ప్రకటించబడింది. నెలతక్కువ పిల్లవాడుగా పుట్టిన ఆ శిశువుకు పుట్టినప్పటిను డి శ్వాసకోశాలపని చేయనందున కృత్రిమవిధానాలద్వారా శ్వాస ఆడేట్లు డాక్టర్లు రాత్రింబగళ్ళు కృషిచేశారు. ఆ పిల్లవాడు పుట్టినప్పుడు నాల్గుపౌన్లు 10 ఔన్సుల బరువున్నాడు. ఓటిస్ ఏర్ ఫోర్స్ బేస్‌లోని ఆసుపత్రిలో జాక్విలిన్ ప్రసవించింది. పిల్లవానిని చికిత్సకై బాస్టన్ శిశు వైద్యశాలలో చేర్చారు. గత రాత్రి అంతా కెన్నెడీ ఆసుపత్రిలోనే గడిపాడు.

సమితికి ఆఫ్రికారాజ్యాల అధిపతులందరి హాజరు

ఆక్రా, ఆగస్టు 9

అక్టోబరులో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ సమావేశమయినప్పుడు ఆఫ్రికా రాజ్యాల అధిపతులు హాజరుకావాలన్న ప్రతిపాదనను ఘానాఅధ్యక్షుడు క్వమేన్ క్రుమా, టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే, యు. ఎ. ఆర్. అధ్యక్షుడు గమాల్ అబ్దెల్ నాసర్‌లు సిద్ధాంతరీత్యా ఆమోదించినట్లు అక్రిరియా ప్రధాని అహ్మద్ బెన్ బెల్లా నిన్న వెల్లడించాడు.

ఈమూడు ఐక్యరాజ్యసమితి సమావేశాన్ని ఆఫ్రికా సమావేశంగా రూపొందించాలని అనేక ఇతర ఆఫ్రికా రాజ్యాలఅధిపతులుకూడా కుతూహలపడుతున్నట్లు అక్రిరియా ప్రధాని అన్నాడు. సమితి సమావేశానికి హాజరుకావడం విషయమై అన్ని ఆఫ్రికా రాజ్యాలకూ తాను లేఖలు వ్రాస్తున్నట్లు వీలున్నంతవరకు ఆయా రాజ్యాధిపతులను కలుస్తున్నట్లుకూడా బెన్ బెల్లా చెప్పాడు.

బెన్ బెల్లా మూడు దినాల పర్యటనపై ఆక్రాకు వచ్చాడు.

త్రిపురా వెంబడి పాక్ సైన్య సమీకరణ

తూర్పుపాకిస్తాన్‌కు ఆక్షేపణ

అగర్తలా, ఆగస్టు 9

త్రిపురా సరిహద్దుల వెంబడి భారీ యెత్తున సైన్యాన్ని సమీకరిస్తున్నందుకు తిరిగి త్రిపురా ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వానికి ఆక్షేపణ తెలిపింది.

త్రిపురా సరిహద్దులలో నిలుపబడిన పాక్ దళాలకు శతఘ్నులు, తదితర విధ్వంసకాయుధాలు కూడా ఉన్నాయట.



హైదరాబాద్-ఎ

ఆదివారం ఆగస్టు 11

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమవివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని [విజయవాడ నుండి 8లే], 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి (విజయవాడనుండి 8లే) 7-45 రత్నాకర్ వ్యాన్స్: నరోడ, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, ఎమ్. చితరంజన్ బృందం, 8-30 సుబద్ధ సంగీత్: ఎమ్. ఆర్. గౌతం, 8-45 పిల్లల పాటలు ఉర్దూ) 9-00 బిస్కోబేలియే 9-30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రాదేశిక్ మంగం సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదం, 3-00 రేడియో సంక్షిప్త శబ్దచిత్రం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 నగరవాణి: క్షేత్రయ్య పదసంపద గోష్ఠి, ఎతధన్యము స్తుతిపదం సమర్పణ: పి. విజయ్యచౌదరి, క్షేత్రయ్య పదాలప్రభావం: డి. నరసరాజు, లక్ష్యలక్షణ సమన్వయం: జి. వి. సీతాపతి, సంగీతసాహిత్య సామరస్య: అలిగిలేహుస్సేని పదం ప్రొ॥ విశ్వా అప్పారావుతో పరిచయము, సంగీత: ఎమ్. జగన్నాథరావు, 7-00 తె-వా, 7-15 స్వీయకవిత ఉర్దూ, 7-30 దేశభక్త స్వామివివేకానంద ప్రసంగం (హిందీ, 8-00 చిత్రసీమ, 8-30 డా॥ బి. గోపాలరెడ్డి ప్రసంగం, 8-45 రత్నాకర్ వ్యాన్స్ నరోడ, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి 8లే, 9-45 కవితాగోష్ఠి (ఢిల్లీ నుండి 8లే), 10-35 అం-వా, 10-35 కవితాగోష్ఠి (ఢిల్లీ నుండి 8లే, 11-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

2-10 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై నాదస్వరం, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 క్షేత్రయ్య పదాలు: ఆకాశవాణి వాద్యగోష్ఠి, 9-15 భారత్-చైనా భూతం, 9-25 విరామ సంగీతం, 9-45 డా॥ కె. వి. రాఘవన్ ప్రసంగం, 10-15 నృత్య సంగీతం క్షేత్రయ్య పదాలు ఎస్. గోపాలరత్నం (విజయవాడ నుండి 8లే), 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి, జనగణమన.

మంత్రులపద్దకు శిల్పికాంగ్రెస్ రాయబారం

(మా విలేఖరి)

హైదరాబాదు, ఆగస్టు 9

అఖిల భారత శిల్పి పారిశ్రామిక సంఘం (ఆంధ్రప్రదేశ్) అధ్యక్షులు శ్రీ జి. యస్. ప్రకాశ్‌రావు నాయకత్వమున వివిధ జిల్లాల నుండి వచ్చిన 30 మంది శిల్పి కాంగ్రెస్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖామాత్యులు డా॥ యం. యస్. లక్ష్మీనరసయ్యను కలుసుకుని స్వర్ణకారుల పునరావాస సమితివారు నిర్ణయించిన పథకాలను వెంటనే అమలు జరిపించవలసినదిగా కోరారు. ఈ రాయబారవర్గం కార్మిక శాఖామాత్యులు పునరావాస సమితి అధ్యక్షులునగు శ్రీ బి. వి. గురుమూర్తిని కలుసుకొని స్వర్ణకార పునరావాసమునకు సత్వర చర్యలు తీసుకునే నిమిత్తం వినతి పత్రమును సమర్పించారు కూడా.

వ్యక్తిగత ఋణముల మంజూరి నిమిత్తం కేటాయించిన సొమ్ము 10 లక్షలు నుండి 20 లక్షలవరకు పెంచి పెక్కుమంది స్వర్ణకారులకు సహకారం మంజూరుచేయవలసినదిగా కోరారు.

స్వర్ణకారుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వము నుండి అందించబడిన సొమ్ముగాక, ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల పునరావాస సమితి యొసంగిన స్కీముల ప్రకారం కావలసిన మిగతా సొమ్ము యావత్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనువెంటనే సర్దుబాటుచేసి, ఆ స్కీములన్నీ, వెంటనే అమలు జరిపించవలసినదిగా ఈ ప్రతినిధివర్గం అందజేసిన మెమోరాండంలో ఉంది. వృత్తిని కోల్పోయిన స్వర్ణకారులకూ పిల్లలకుకూడా, వారి వారి విద్యార్హతలనుబట్టి ప్రభుత్వ రంగములలో ప్రత్యేక ప్రాధాన్యమునిస్తూ 35 సంవత్సరముల వయస్సువరకు ప్రవేశార్హతనుకలుగచేస్తూ, ఉద్యోగము లిప్పించవలసినదిగా ఇందులో కోరబడింది.

అంతేగాక ఏ గ్రామములోనైనా కో ఆపరేటివ్ సొసైటీలను పెట్టుకొని ఏదైనా వారి కనుగుణ్యమగు వృత్తిని కల్పించుకొననున్న యీ స్వర్ణకారులకు ప్రాథమిక పెట్టుబడులకై ప్రభుత్వము వ్యక్తిగతముగా వలసిన డబ్బును, గ్రాంటుగా యిచ్చుటయు, ఆ సొసైటీలకు కావలసినమిగతాసొమ్ము యావత్తూ కో ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా అప్పు రూపముగా యిప్పించుటయు ప్రభుత్వము దాక్షిణ్య భావముతో చేయాలని కోరారు కూడా.

శ్రీ డి. యస్. ప్రకాశరావు నాయకత్వమున వివిధ జిల్లాల నుండి వచ్చిన 30 మంది శిల్పి కాంగ్రెస్ సభ్యులు సనత్‌నగరు, పారిశ్రామిక వాడలోని చిన్న తరహా పరిశ్రమలను ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమలశాఖ సహకారంతో సందర్శించారు.

హిందీ విజయపత్ర వితరణోత్సవం

[మా విలేఖరి]

మహబూబ్‌నగరం, ఆగస్టు 9

హిందీభాషల్లో ఆయా పరీక్షలలో ఈ సంవత్సరము ఉత్తీర్ణులయిన విద్యార్థులకు స్థానిక హిందీభవనములో ఈ నెల 2వ తేదీన విజయపత్ర ప్రదానోత్సవము జరిగినది. ఈ సందర్భంలో జరిగిన సమావేశమునకు శ్రీ కె. అచ్యుతారెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. శాఖామాత్యులు అహమదలీఖాన్ ప్రత్యేక ఆహూతులుగా హాజరయినారు. శ్రీ జి. రామారావు [అడ్వొకేట్] స్వాగతం చెప్పారు. తర్వాత హిందీ విద్యార్థులకు ఇతోధికంగా సహకరించినస్థానిక ప్రముఖులగు శ్రీ డాక్టరు రాజపురోహిత్‌కు శ్రీ విఠల్‌లాల్‌కు గౌరవ సూచకంగా పుష్పమాలలు మంత్రి సమర్పించారు. తర్వాత శ్రీ గజరాజ్ మహేస్కరు నివేదిక చదివారు. మంత్రి అహమదలీఖాన్ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు విజయ పత్రములిస్తూ కరచాలన గావించారు. కావున జాతీయ సమైక్యతకు హిందీ భాషాభ్యాసం ఒకమార్గములు అందువల్ల ప్రతివారు హిందీ నేర్చుకొనుట మంచిది. ఈ జిల్లా ప్రముఖులు జిల్లా కేంద్రములో హిందీభవనము నిర్మించి కృషిచేయు చున్నారు. ఆదర్శవంతమయిన ఈ కృషికి యితరభాషలవారు కూడా సహకరించ వలసిన అవసరమెతయినా కలదని అన్నారు. ఉర్దూ భాషనుగూర్చి మంత్రి వివరిస్తూ ఉర్దూ భాష దేశములో ఒక ప్రాంతీయ భాషగా గుర్తించబడింది. సందర్భానుసారముగా ఉర్దూ మాతృభాషగాగల వారిపట్ల నిర్లక్ష్యము చూపబడుచున్నదని తెలిపారు.

సభాధ్యక్షులు కె. అచ్యుతారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో హిందీ భాషనుగూర్చి జరిగిన కృషి యింకా అసంతృప్తిగానున్నది. ప్రతివారు ఈ కార్యక్రమానికి తోడ్పడి హిందీ వ్యాప్తికి చేయూత నొసగుట యెంతైనా మంచిది. ప్రాంతీయ భాషల సమన్వయముతో హిందీ రూపొంది భారతజాతీయ భాషగా భాషా సమన్వయము గావించబడవలెనుఅన్నారు

అంతర్ కళాశాలల తెలుగు నాటక పోటీల నిర్వహణ

హైదరాబాద్, ఆగస్టు 9

అంతర్ కళాశాలల తెలుగు నాటకాల ద్వితీయ పోటీని నిర్వహించాలని "సెవెన్ స్టార్స్ సిండికేటు" సంకల్పిస్తున్నది. గత సంవత్సరం ప్రథమ పోటీ జరిగినది.

ఈ సిండికేటుకు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, డి. మధుసూదనరావు పోషకులు.

"నవత" అను పేరుతో ఒక త్రైమాసిక పత్రిక ప్రచురించాలని కూడా ఈ సిండికేటు సంకల్పిస్తున్నది. దీనికి మహాకవి శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు సంపాదకత్వం వహిస్తారని తెలుస్తున్నది. ఈ సిండికేటు సహాయార్థం ఆగస్టు 11 నాడు ఉదయం 8-30 గంటలకు "తోడి కోడళ్ళు" అను సినిమా ప్రదర్శించబడుతుంది.

నిర్బంధం నుండి ముగ్గురు బర్మా మాజీమంత్రుల విడుదల

రంగూన్, ఆగస్టు 9

క్రిందటేడు మార్చినెలలో ఉనూ ప్రభుత్వం పతనమయినతరువాత జనరల్ నీవిన్ ఆధిపత్యాన ఏర్పడిన సైనిక ప్రభుత్వం మాజీ మంత్రుల నందరినీ రక్షితనిర్బంధంలో ఉంచింది. నేడు ఆ మంత్రుల్లో ముగ్గుర్ని విడుదల చేశారు. ఈవిడుదలకు కారణాలు తెలుపబడలేదుగాని వారి ఆరోగ్యము సరిగా లేనట్లు మాత్రం తెలియవస్తున్నది.

8వ సంయుక్త వారం



వాసవ ఫిల్మ్స్

అనుబంధాలు

దర్శకుడు రామకృష్ణ-లీలఫిల్మ్స్

దేవక్-హైదరాబాదు బండ్లు అండివి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

4 వ వారం:

శ్రీనివాస్-వరంగల్

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులకు శక్తివంతముగా పనిచేయు

రింగోజోన్

RINGOZONE

RINGWORM OINTMENT

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

నేటి రాత్రి నేటి రాత్రి

క్రిక్కిరిసిన థియేటర్లు .... ఎదురుచూస్తున్న అదృష్టాలు ప్రయోజనాత్మకమైన కథ, సుస్పష్టమైన చిత్రీకరణలతో మీ అభిమానాన్ని చూరగొంటున్న చిత్రం.

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచిరోజులు వస్తాయి

నిర్మాత: ఎస్. భావనారాయణ దర్శకత్వం: జి. విశ్వనాథం సంగీతం: కోదండపాణి

తా: జమున, జగ్గయ్య, కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, చదలవాడ, శ్రీరంజని (జూనియర్) రాజశ్రీ, సురభి బాలసరస్వతి.

సాగర్ హైదరాబాద్ నేడు, రేపు 4 ఆటలు: 11-30, 2-30, 6-00, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

నేటినుండి లక్ష్మి-వరంగల్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం

మహిత బలవంతుడా గరుత్మంతుడరయ
అమిత భక్తుడన్నతుడు మారుతాత్మజుండు
భక్తశత్రుల సంగ్రామ పర్వమందు
ఎవ్వరు విజేతతో నిర్ణయింప వశమ.

విస్సు మాయలో చూడండి.

తా॥ కృష్ణకుమారి, జయంతి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య, మిక్కిలినేని, సత్యనారాయణ.

దర్శకత్వం: నమ్మాళ్వార్. సంగీతం: మల్లేశ్వరరావు.

ప్యారెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ మార్కండేయ: వరంగల్.

అన్ని థియేటర్లలో ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-15, 9-30.
ఆటల సమయంలో అడ్వాన్సు బుకింగ్.

—ధరణి పిక్చర్స్ విడుదల.

16వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ అవతరణకై త్యాగం చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు పూర్ణాహుతి రీల్ కూడా చూపించబడుచున్నది.

2 వ వారం!

రహత్ మహల్ - ముషీరాబాద్‌లో

సి. కె. సి. వారి

పతిగౌరవమే సతికానందం

[తెలుగు]

తా: ఎస్. వి. రంగారావు, రమణాచలం, శివాజీగణేశన్, పండరీబాయి, సంధ్య, జానకి, మాలిని మొ॥ వారు.

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-30 మరియు 9-30.

ఫ్రీ పాసులు పూర్తిగా నిలుపబడినవి

—ఉదయశ్రీ విడుదల.

నేడే సా॥ 2-30 గం॥కు గొప్ప విడుదల

అన్ని అభిరుచులూ పరందైన కొత్త విందు....
హృదయంగమ సంగీతం, అత్యద్భుత సాహసాలు, జిగేల్మనిపించు నృత్యాలతో అన్నివేళలుగల చిత్రం—

మద్రాస్ మినీ టోన్ వారి:

నరాంతకుడు

(తెలుగు)

దర్శకత్వం: రామన్న.

తా: ఇ. వి. సరోజ, కుచలకుమారి, యమ్. ఆర్. రాధ, మహాలింగం, పద్మినీ ప్రియదర్శిని, జెమిని చంద్ర.

కమల్ — హైదరాబాద్
రాజేశ్వర్ — సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—ఎస్. ఎవ్. ఎ. పి. విడుదల.

ప్రశంసనీయమైన తారాగణంతో ఒక కమ్మని జానపదగాథ

ఉత్తమ సన్నివేశాలు, నృత్యాలు, సాహసాలతో మనస్సులపై చెదరని ముద్రవేయగల మేటి చిత్రం.

తా॥ కృష్ణకుమారి, ఎస్. టి. రామారావు, రేలంగి, రాజనాల, ఇ. వి. సరోజ, రమణారెడ్డి, గిజ.

త దు ప రి మా ర్పు:

ప్రభాత్ — హైదరాబాద్
అజంతా — సికింద్రాబాద్

శశిమహల్ — రాయ్‌పూర్
రమేష్ — నిజామాబాద్
మార్కండేయ — వరంగల్

Edited Printed published by N. Narotham Reddy M A. for the Golkonda publications Ltd. at golkoda printing press Hyderabad A. p.

ఉద్యోగాన్వేషక విద్యార్థులకు ఉస్మానియా బ్యూరో సహాయం

హైదరాబాద్, ఆగస్టు 9

ఉద్యోగాలకోసం అన్వేషిస్తున్న విద్యార్థులకు సహకారం దానికి గాను ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఉద్యోగ, సమాచార గైడెన్స్ బ్యూరో కొత్త పథకాలను అమలు పరచడానికి సంకల్పిస్తున్నది.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పొలిటికల్ సైన్స్ శాఖాధ్యక్షులు, ఈ బ్యూరో అధిపతి అయిన డాక్టర్ రఫీయొద్దీన్ ఖాన్, ఇక్కడొక పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

ఈ బ్యూరో ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల భవనంలో ఏర్పాటు చేయబడినది. అన్ని కళాశాలలలోనూ లయజాన్ అధికారులున్నారు.

విశ్వవిద్యాలయాలతో సంబంధము గల ఇలాంటి సంస్థలు దేశంలో ఇంకా 19 ఉన్నాయి.

ఉద్యోగాన్వేషణ చేసే విద్యార్థులకు లేదా ఇండియాలోగానీ, విదేశాలలో గానీ ఉన్నత విద్య అభ్యసించగోరే విద్యార్థులు స్కాలర్ షిప్పులు పొందడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థులకు గైడెన్స్, సమాచారం, అవకాశాలు కల్పించడం ఈ బ్యూరో కర్తవ్యం.

విద్యార్థుల అభిరుచులు తెలుసుకోవడానికి గాను ఈ సంస్థ నిజాం కాలేజీలోని ప్రీ యూనివర్సిటీ చదువుతున్న 30 మంది విద్యార్థులను వచ్చే నెల ఇంటర్వ్యూ చేస్తుందని డాక్టర్ రఫీయొద్దీన్ తెలిపారు.

కళాశాల నుండి బయటికి రాగానే ఉద్యోగ అవకాశాలకోసం యెదురు చూసే విద్యార్థులకు ప్రోత్సాహము యివ్వడానికై వివిధ కళాశాలల్లోనూ హాస్టల్స్‌లోనూ ఈ సంస్థ ఈసంవత్సరం ప్రముఖుల ప్రసంగాలు ఏర్పాటు చేయనున్నది.

విశ్వవిద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులకు పునశ్చరణ తరగతులను కూడా ఈసంస్థ ఏర్పాటుచేయనున్నది.

ఈ సంస్థ గతసంవత్సరంఅక్టోబర్‌లో ప్రారంభించ బడింది.

ఇంతవరకు ఈ సంస్థ 254 మంది విద్యార్థుల దరఖాస్తులను ఉద్యోగాలిచ్చే వివిధ అధికారులకు పంపించింది. 625 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్పులు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారాన్ని అందజేసినది.

అన్ని సబ్జెక్టులకు చెందిన పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులను, సాంకేతిక, వృత్తి సంబంధం విద్యార్థులను ఈ బ్యూరో చేర్చుకుంటుంది. త్వరలో గ్రాడ్యుయేట్లను చేర్చుకోగలమని డాక్టర్ ఖాన్ తెలియజేశారు.

ఉన్నత విద్యకు సంబంధించే వివరాలు గానీ, విదేశాలలో స్కాలర్ షిప్పులు పొందగోరే విద్యార్థులు ఈ బ్యూరో ద్వారా తెలుసుకోవచ్చు.

భారత నౌకలు పెనాంగ్ సందర్శన

పెనాంగ్, ఆగస్టు 9

భారత నౌకాదళ నౌకలు ఐ.ఎన్.ఎస్. "మైసూర్" నాయకత్వం కింద పెనాంగ్‌లో నాలుగు రోజులు సుహృద్భావ పర్యటన జరిపి నిన్న భారత దేశానికిబయలుదేరాయి. భారత నౌకాదళ పశ్చాత్కాధికారి రియర్ ఎడ్మిరల్ ఏ.కె. ఛటర్జీ పతాకం ఎగురుతున్న "మైసూర్" నౌక ఆగస్టు 12 కు కలకత్తాకు చేరుకుంటుందని అంచనా.

.....

జనపనార వస్తువుల ఉత్పత్తి

ఎగుమతిలో నిరంతర అభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 9

దేశంలో జనపనార వస్తువుల ఉత్పత్తి నిరంతరం పెరుగుతున్నది. 1959లో 11,12,000 టన్నుల జనపనార వస్తువులు ఉత్పత్తి చేయబడగా 1962 లో అది 12,35,000 టన్నులకు పెరిగింది. ఈ సంవత్సరం మొదటి ఆరు నెలలలోను 6.40,000 టన్నులు జనపనార వస్తువులు ఉత్పత్తి చేయబడినాయి.

జనపనార వస్తువుల ఎగుమతిలో గూడా అభివృద్ధి గోచరిస్తున్నది. 1952 లో రూ.110 కోట్లు విలువచేసే జనపనార వస్తువులు ఎగుమతి చేయబడగా 1962 లో రూ. 151 కోట్లు విలువచేసే వస్తువులు ఎగుమతి చేయబడినాయి. ఈ సంవత్సరం మొదటి ఆరు మాసాలలోను రూ.82 5 కోట్లు విలువచేసే వస్తువులు ఎగుమతి అయ్యాయి కాబట్టి ఈ వత్సరం రూ. 165 కోట్లు విలువచేసే విస్తువులు ఎగుమతి చేయబడవచ్చును.

—....

హైదరాబాద్ సెంట్రల్ జైలులో ప్రదీప్ ప్రయోజనానికయి ఖైదీలు గ్రామ పరిశ్రమల పోస్టువారు 10 వ తేది ఉదయం అబ్ పరిశ్రమాలయాన్ని ప్రారంభించనున్నారు. కేంద్ర కమిషన్ మాజీ అధ్యక్షులు శ్రీ వి. ఎల్. మెహతా ప్రారంభోత్సవం జరుపుతారు. కార్యదర్శి శ్రీ నరేంద్రజీ అధ్యక్షత వహిస్తారు.

లేఖిని

నగరంలో నాట్య విద్యాలయం

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ ఆధ్వర్యాన నగరంలో నాట్య విద్యాలయం అను పాఠశాలను నిర్వహిస్తున్నారు. దానికి గత ఏడాది శ్రీ అబ్బూరి రామకృష్ణరావు డైరెక్టరుగా వున్నారు. గతసంవత్సరం సెప్టెంబరులో యీ పాఠశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు యిచ్చారు. తరువాత శ్రీ రామకృష్ణరావు రాజీనామా ఇచ్చారు.

నాటినుంచి అనగా అక్టోబరునుంచీ నేటివరకు దానికి డైరెక్టరులేరు.

శ్రీ మామిడిపూడి ఆనందం, శ్రీ పి. ఎస్.ఆర్. శాస్త్రి, శ్రీ టాగూర్, శ్రీ పసల సూర్యచంద్రరావు అనువారు సంగీతనాటక అకాడెమీ నాట్య సంఘం, నాట్యవిద్యాలయం మొదలయిన సంస్థలను నిర్వహిస్తున్నారు. పోరే రవీంద్రభారతి నిర్వాహకులు కూడా. మంత్రి డా॥ చెన్నారెడ్డికి కూడా వాటితో సంబంధం వున్నా, ఆయన యితరపనులవల్ల వాటిపట్ల అట్టే శ్రద్ధవహించడంలేదు.

అందువల్ల యీ సంఘాలు కేవలం కొందరి జేబుసంస్థలుగా తయారైపోయినవి. నాట్య విద్యాలయానికి టెక్నికల్ ఎడ్యుకేషన్‌వారు కూడా విరాళమిస్తారట. ఇదుకు ఎవరికి ఎట్టి ఆక్షేపణలేదు. కాని యీ ధనాన్ని ఎలావినియోగిస్తున్నారు, యీ సంస్థలు చేస్తున పని ఏమిటి, ప్రభుత్వం వాటిని ప్రోత్సహించేఉద్దేశానికి వారు చేస్తున్న పనికి సంబంధమున్నదా అని ఆలోచించి ప్రభుత్వం సహాయపడటం అవసరం.

కేంద్రమంత్రి డా॥ గోపాల రెడ్డి యీ విషయంలో తగినశ్రద్ధకనబరచకపోతే యీ సహాయమూ బూడిదపాలైన పన్నీరుకాగలదు.

ఇట్లు
పి. వి. సారథి
హైదరాబాదు

—....

అంగోలా ప్రవాస ప్రభుత్వం

ట్యూనిస్, ఆగస్టు 9

డాక్టర్ హోల్డెన్ రాబర్టో నాయకత్వాన ఏర్పడిన అంగోలా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించడానికి ట్యూనీషియా అంగీకరించింది. అంగోలా ప్రవాస ప్రభుత్వం లియోపాల్డువిల్లిలో ఏర్పరచబడి ది.

సెంట్రల్ రైల్వే ఉద్యోగ ప్రకటన

సెంట్రల్ రైల్వే మెకానికల్ శాఖలో గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ 8 ట్రయినీ పదవులకు గుర్తింపబడిన ఏ యూనివర్సిటీ నుండైన మెకానికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వయః పరిమితి: 20 నుండి 30 సం॥
అప్రెంటిస్‌షిప్: 12 మాసములు
స్టయిఫండ్: నెలకు రు. 250/- మరియు నిబంధనల ప్రకారం కరువు భత్యం.

(2) ఎన్నికయిన అభ్యర్థులు నిర్ణయించబడిన వైద్య పరీక్షలో నెగ్గవలసి, అప్రెంటిస్‌గా నియామకమునకు పూర్వం అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను.

(3) శిక్షణ తృప్తికరంగా పూర్తి చేసిన అభ్యర్థులు చార్జిమన్ "ఎ" గ్రేడు 3 వ తరగతి సర్వీసులో రు. 335-425 (ఎస్) రు. 370-475 గ్రేడుకు ప్రొమోషన్ ప్రాస్పెక్టుతో (ఎ ఎస్) మరియు గ్రేడు రు. 450-575 (ఎస్) మరియు తరువాత (ఎ ఎస్) రు. 350-900 గ్రేడు 2 వ తరగతిలోకి కూడా నియామకమునకు అర్హులై వుండెదరు.

(4) దరఖాస్తులు అభ్యర్థి స్వదస్తూరితో ప్రవాసి డిగ్రీ సర్టిఫికెట్, స్కూల్ సర్టిఫికెట్, మొదలగు వాటి రూపరమ కాపీలను జతపరచి పంపవలెను. ఎన్నిక సమయంలో వీటి ఒరిజినల్స్ చూపించవలెను.

(5) పై నిబంధనలన్నిటిని తృప్తికరంగా పూర్తిచేయగలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను సీనియర్ పర్సనల్ ఆఫీసర్ (మెకానికల్) హెడ్ క్వార్టర్స్ ఆఫీసు, పర్సనల్ బ్రాంచి, సెంట్రల్ రైల్వే, బొంబాయి. వి. టి. కి 2-9-1963 లోపున అందజేయవలెను. నిర్ణీత తేదీ తరువాత వచ్చే ఏదరఖాస్తునైనా పరిశీలించబడదు.

స్థానికవార్తలు

"మహామహోపాధ్యాయ-మహారాష్ట్రప్రతంజలి" శ్రీ వాసుదేవ శాస్త్రి అభ్యంకరుల శతతమ జయంత్యుత్సవము సంస్కృతభాషా ప్రచారిణీసభ (హైదరాబాదుశాఖ), ఆంధ్ర ప్రాచ్యకళాశాల, విజ్ఞానవర్ధినీ పరిషత్తులసమష్టి ఆధ్వర్యమున నల్లకుంట (హైదరాబాదు) లోని ఎస్.వి.ఇ ఎస్. ఉన్నతపాఠశాల భవనమున నేటి సాయంత్రం 6 గంటలకు శిరోమణి చలమచర్ల రంగాచార్య (రీడర్-ఉస్మానియా యూనివర్సిటీల అధ్యక్షతన జరుగును. ప్రొఫెసర్ ఈ యుక్త వెంకటేశ్వరరావు వాచస్పతులు శ్రీయుగులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, పి. జిలాలేలు ఉపన్యసిస్తారు.

సేల్స్ ఆఫీసర్ కార్యాలయం: కోపరేటివ్ సొసైటీస్ సిటీ సర్కిల్, హైదరాబాద్ - (ఆం. ప్ర)

(హైదరాబాద్ కోపరేటివ్ బర్డా బ్యాంక్ లిమిటెడ్, ఓంకార్ భవన్, కాచిగూడ హైదరాబాద్)

R. C. NO. 520/58 J. B. B.

వేలంప్రకటన

వర్కిహోల్డర్: ది హైదరాబాద్-కోపరేటివ్ బర్డియా బ్యాంక్ లిమిటెడ్. వెర్సెస్
జడ్జిమెంట్ బాకీదారు: శ్రీ సయ్యద్ మహమ్మద్ బుర్ఖీర్ అండ్ శ్రీ మతి కాలిక కాటూన్.
} వడ్డీ మరియు ఇతర ఖర్చులు మినహా డిక్రీ పైకం రు. 26368-09 న. పై

హైదరాబాద్ చంచల్‌గూడ) సెంట్రల్ జైల్, దర్గా ఉలాపాహా వద్ద జడ్జిమెంటు బాకీదారుకుగల తాకట్టు పెట్టబడిన ఇంటి నెం. పాతది) 668 మరియు 669 మరియు (కొత్తది) 17-9-145 మరియు 146 సు: 14-8-1963 సా॥ 3-0 గం. వేలం వేయబడును. కొనేవారికి సదవకాశం. వేలం సమయంలో ప్రదేశమున ఇంటిని తనిఖీ చేసుకోవచ్చును.

నిబంధనలు

(1) పాట పూర్తయిన వెంటనే ఎక్కువ పాటదారు పాట మొత్తములో 1/4 వంతు పైకం నగదు చెల్లించవలెను, చెక్కులు మొదలగునవి అంగీకరించబడవు.

(2) మిగతా పైకం వేలం ఖాయపరచిన తేదీనుండి 30 రోజులలోపు చెల్లించవలెను. లేనియెడల పాటదారు చెల్లించిన 1/4 వంతు డిపాజిట్ పైకం స్వాధీనపరచుకొని తరువాత వేలంలో అతనికంటే కానియెడల మొదటి పాటదారు మిగతా పైకమును ఖర్చులను చెల్లించవలసి వుండును. ఎక్కువగా వచ్చే పైకమునకు మొదటి పాటదారునకు క్లెయిమ్ చేయుటకు హక్కు లేదు.

(3) వేలం పాటను ఖాయపరచుట లేక రద్దు పరచుటకు డిప్యూటీ రిజిస్ట్రార్ కోపరేటివ్ సొసైటీస్, సిటీ సర్కిల్, హైదరాబాద్‌కు హక్కు గలదు. వేలం ఖాయపరుచని యెడల పాటదారు చెల్లించిన 1/4 వంతు పైకం అతనికి వాపసు ఇవ్వబడును (పైశాల్యం 1600 చ. గజములు)

ఉత్తరం: పబ్లిక్ రోడ్. దక్షిణం: శ్రీ సయ్యద్ మహబూబ్ ఫుల్-జహన్ మరియు శ్రీ పఫీక్ అహమ్మద్ పాషాల్.
పడమర: ఖాళీ స్థలం. తూర్పు: పబ్లిక్ రోడ్.
గమనిక: వేలం ప్రదేశంలో ఇంటియొక్క బ్లూ ప్రింట్ పటము చూపబడును.

మహమ్మద్ ఉస్మాన్
సేల్స్ ఆఫీసర్ కోపరేటివ్ సొసైటీస్
సిటీ సర్కిల్, కాచిగూడ, హైదరాబాద్.

ప్రకటన

హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్ లి.

(1956 కంపెనీల చట్టం 412 (2) సెక్షన్ ప్రకారం నోటీసు)

ప్రస్తుతం వున్నట్టి సర్వీసు నిబంధనలు పరమలపైన 1963 జులై ఆఖరువరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా శ్రీ ఎ. రామమూర్తి, బి. ఎ. బి. ఇ. ఎమ్. ఇ. ఇ. సర్వీసుల విస్తరణకు ఆమోదం పొందుటకై 1956 కంపెనీల చట్టంలోని సెక్ 269, 310 ప్రకారం మరియు వుండే యెడల వర్తించే ఇతర ఏర్పాట్ల ప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు తయారు చేయబడుచున్నదని యిందుమూలమున కంపెనీ సభ్యులకు తెలియ జేయనైనది.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లి. తరపున
(ఆర్. శేషాద్రి)
కార్యదర్శి

హైదరాబాద్-(ఆం.ప్ర)
తేది: 7-8-1963

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

కార్యదర్శి కార్యాలయము
9 ఆగస్టు 1963

వాయిదా వేయబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 13 ఆగస్టు 1963 పగలు 8 గంటలకు దారుషఫాలోని కార్పొరేషన్ హాలులో ఈ దిగువ కార్యక్రమాల్ని పరిశీలించుటకు జరుగుతుంది.

20 జులై 1963 నాటి నెం. 40 అజెండాలోని ఐటమ్‌లు 11 నుండి 55 వరకు.

23 జులై 1963 నాటి నెం. 41 అజెండాలోని ఐటమ్‌లు 56 నుండి 59 వరకు.

ఇట్లు
కార్యదర్శి

నేడే సా॥ 3-00 గం॥కు విడుదల

రాయల్ స్టుడియోస్:

దేవసుందరి

తా॥ కాంతారావు, జానకి, రాజనాల, ఎ. వి. సుబ్బారావు, శివరావు

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 3-00 6-30, 9-30 గం॥

అద్భుత ఆకర్షణ: ఏడు కొండలస్వామి మాహాత్మ్యం రీల్ చూపబడును.

ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్; సికింద్రాబాద్ డివిజన్

నెం: 4502/ E A C తేది: 9-8-1963.

సికింద్రాబాద్ లాలాగూడ గార్డన్స్ వద్ద బెగ్గర్ హోమ్ ఎస్టాబ్లిష్‌మెంట్‌తో కలిసియున్న రిగువ సదాహరించిన పనులకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ డివిజన్, నైరిసేజి డివిజన్, సికింద్రాబాద్ డివిజనులలో రిజిస్టరయివున్న కంట్రాక్టర్ల అ దరినుండి అడిషనల్ కమిషనర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్ వారికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు స్వరూపం	కంట్రాక్టు పైకం	కోరబడిన అగ్రిమెంట్ బాండ్ డిపాజిట్ పైకం	వాసి యిచ్చే టప్పుడు చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ పైకం	పూర్తి చేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	ఖరీదుతో టెండర్ డాక్యుమెంట్ కొనుటకు దరఖాస్తు పంపవలసిన తేది	టెండర్ డాక్యుమెంట్ యిచ్చే తేది.
1	2	3	4	5	6	7	8	9	10
1.	ప్రస్తుతం వున్న పావిలియన్‌కు అవసరమైన రిపేర్లతో సహా అదనపు పనులు, మార్పులు చేయుట.	లంప్ సమ్	10,500/-	233/-	263/-	[illegible]	5/-	12-8-63	14-8-63
2.	ప్రస్తుతం వున్న వరండాకు అవసరమైన రిపేర్లతో సహా అదనపుపనులు, మార్పులు చేయుట.	,,	5,700/-	143/-	143/-	,,	5/-	,,	,,
3.	రోడ్ ప్రక్కన వున్న మెయిన్ గేట్ కు అవసరమైన రిపేర్లతో సహా అదనపు పనులు, మార్పులు చేయుట.	,,	11,650/-	292/-	292/-	,,	5/-	,,	,,
4.	ఎ. సి. షీట్ కప్పుతో షెడ్ నిర్మాణం.	,,	31,000/-	775/-	775/-	,,	7/-	,,	,,
5.	కాంపౌండ్ వాల్ ప్రహరీ గోడ నిర్మాణం.	,,	6,580/-	165/-	165/-	,,	5/-	,,	,,
6.	బాత్ రూమ్స్ (పబ్లిక్ ఖానాలు) 4 రూమ్ నిట్ల నిర్మాణం.	,,	8,920/-	223/-	223/-	,,	5/-	,,	,,

నోటు: (1) అడిషనల్ కమిషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్‌చే 17-8-63 మధ్యాహ్నం 1-0 గం॥ వరకు టెండర్లు తీసుకోబడి అదేరోజు (భారతకాలమానం) సా॥ 2-0 గం॥ కు తెరువబడును.

(2) షెడ్యూళ్ళలో టెండర్ డాక్యుమెంట్లను పై జాబితాలోని 8 వ కాలంలో చూపబడిన పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ప్రెజరీలో నగదులో 9 వ కాలంలోని వేదిన చెల్లించి ఈ కార్యాలయం నుండి 14-8-63 న సా॥ 3-0 గంటల నుండి 5-0 గం॥ మధ్యన పొందవచ్చును. ఏ పరిస్థితులలోనూ యీ పైకం వాపసు యివ్వబడదు.

(3) కోరబడిన డిపాజిట్ పైకమును హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్ మున్సిపల్ ప్రెజరీలో నగదు చెల్లించి, అట్టి దాని రసీదు టెండర్ డాక్యుమెంట్ వెంట జతపరుచవలెను.

(4) ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లు పంపగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పై పనులకు టెండర్ పత్రాలకు అర్హులు

(5) మద్రాసు సీ.పి.డబ్లు స్టాండర్డు స్పెసిఫికేషన్ల ప్రకారం పని నిర్వహించి, వెబ్ బిల్ ఆఫ్ క్వాంటిటీకు పూర్తి చేయవలెను.

(6) ఏ కారణము చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్ అడిషనల్ కమిషనర్ లేక మంజూరీపొందే ఏ ఇతర అధికారికి గాని హక్కుగలదు.

(సం) ఎమ్. డా ఫర్ మొహియుద్దీన్
అడిషనల్ కమిషనర్ తరపున,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,
సికింద్రాబాద్ డివిజన్.